శ్రీ

సీతామనోహరము

ఇది

కాశినాథుని వీరమల్లయారాధ్యునిచే

వ్రాయఁబడి,

కాసంశెట్టి శేషగిరిరావు బ్రదర్సుచే

ప్రకటింపఁబడియె.

మూడవకూర్పు 1000 ప్రతులు.

డి. వి. రమణారావుగారిచే

శ్రీ విద్యానిలయ ముద్రాశాల న్ముద్రితము.

రాజమహేంద్రవరము.

1923

THE ANDHRA BOOK HOUSE

Sultan Bazar Hyderabad (A.P.)

[వెల రు 0—8—0

పీఠిక.

ఈప్రహసనంబునందలి కథ కేవలము కల్పితమగుటచేత నీగ్రంథము చదువరుల కెట్లు రుచించునో తెలియరాకున్నది. దీనిని రంగస్థలముందు ప్రదర్శించుటకుఁగూడ నుపయోగించుకొనవచ్చును. ఈగ్రంథమునందలి నీతి "ఆడుపిల్లలను యుక్తవయస్సువచ్చువరకు నాటి వారి వారి మనోభీప్సితప్రకారము వరుని విచారించి పెండ్లి సేయవలయు"నని తెలుపుచున్నది. ఇయ్యది ప్రస్తుత ప్రపంచమునకు మిక్కిలి యుపయోగకారియే యని తలంచెదను. ఈగ్రంథమును బెజవాడ కాపురస్థులగు సామా భావనారాయణ, ప్రెసిడెంటు, ఆ. సు. ధు. కంపెని వారి సహాయప్రోత్సాహములవలన నేను వ్రాసితిని. బెజవాడ గ్రామములోని ఆర్యబాల సుజనమనోరంజని సమాజమువారు ప్రేమతో నీకథను నాటకముగాఁ బ్రదర్శింపనున్నారు. నాసాభరణమును కృతిపమున దగిలించినట్టుండునేమో యనునది ప్రదర్శనానంతరమునఁగాని నిర్ణయింపఁజాలను. ఏది యెట్లున్నను నీతిదాయక కథాయుక్తమౌట నీగ్రంథము చదువరులచేఁ బ్రోత్సహింపఁబడునుగాత.

ఇట్లు బుధజనవిధేయుఁడు,

కాశీనాథుని వీరమల్లయ్య,

గ్రంథకర్త.

ఇందువచ్చు పాత్రలు.

—* పురుషులు. *—

1 సూత్రధారుడు—కథనడుపువాఁడు.

2 వణిక్పతి—కథానాయికతండ్రి.

3 సోమయ్య—వణిక్పతి కుమారుఁడు.

4 విదూషకుఁడు—కథానాయకుని హితుఁడు.

5 భుజంగరావు—కథానాయకుఁడు.

6 ప్రథమద్వితీయులు—భటులు.

7 రాజు—న్యాయాధిపతి.

8 డంబాచారి, ఉత్తమరావు } వకీళ్ళు

9 రంగిసెట్టి—సాక్షి.

—* స్త్రీలు *—

1 నటి—కథను నడుపునది.

2 కమలాంబ—కథానాయికతల్లి.

3 సీతారత్నము—నాయిక.

4 రమణి, సువదన } చెలికత్తెలు.

శ్రీ

శుభమస్తు.

అవిఘ్నమస్తు.

సీ తా మ నో హ ర ము

ప్ర థ మాం క ము.

నాం ది

చ. వనధిమథించుచోఁ బొడమి పర్వతరాజకుమారికాంతనూ
జుని వశమైన లచ్చిని యశోవిధిఁ జేకొనయుద్ధమాడి గె
ల్చినదనుజారి యుత్తరిని లీలగ మోహిని యాటఁగాంచి తా
వెఱకొనినట్టి శంకరుఁ డవిఘ్నముగా మిముఁబ్రోచుఁగావుతన్.

(నాంద్యంతమున నటీసూత్రధారులు ప్రవేశించుచున్నారు.)

సూ.—ప్రేయసీ! నేడిచ్చోఁగూడిన యీసభాసదుల మనోభీష్టసూచకంబగు నాటకంబుఁ బ్రదర్శించుటకై ప్రయత్నించుచున్ననామనంబునకుదగిన చరిత్రంబుఁదోఁచకున్నయది. దీనకీవునుదోడ్పడవలయును.

నటి—ఇంతకుమున్న నేనొక ప్రదర్శనానుకూలంబగు గ్రంథమును జూచితిని. అయ్యది యేతత్పురీజనమనోహ్లాదకంబని తలంచెదను.

సూ.—ఏదీ ఆపొత్తమునిటు తెమ్ము (తీసికొనిచూచి) దీనినిదివఱకు నేను జదివియుంటిని. నిక్కముగా నిది ప్రస్తుత ప్రదర్శనానుకూలమయినదియే.

నటి—ఆర్య! దీని నెవరురచించిరో చూడనిండు.

సూ—కవిత్వశైలినిఁబట్టి తెలిసికోఁజాలవైతివా? తెల్పెద వినుము.

శా. ఆయ్యాతావులకర్హమైతనరు సద్యశ్రేణిసంధించి నే
ర్పయ్యారేయనఁ గాశినాథకుల దుగ్ధాంభోధిచంద్రుండు లిం
గయ్యారాధ్యసుతుండు సజ్జనగణాహ్లాదుండు నా వీరమ
ల్లయ్యాఖ్యుండు రచించెఁ శ్రోతృకుల కుల్లాసంబుఁ గల్పింపఁగన్.

నటి—ఇది నాటకలక్షణానుసారముగ నున్నదా?

సూ—ఇప్పటి నాటకాదుల కాపట్టింపులు లేవు. ఇఁక నాలస్యముచే యక ఋతువర్ణనము గావింపుము. ప్రదర్శన మారంభింతము.

నటి—ఏఋతువునాశ్రయించి పాడవలయును?

సూ—సర్వజనామోదకరంబగు నీవసంతమునుగూర్చియే. ఇటువినుము.

చ. తనమదికింపుగాని పతిఁ దండ్రి విధింపఁగ నొంచుచో మనం
బున దిగులొంది పుష్పవనమున్ దరిచేరెడు కన్యకాతతిన్
గనుఁగొని పిల్చుటోయనెడు కైవడిఁగోవెల లార్చుచుండఁ గో
యని బనులాడుమానినుల కాశయ మొక్క వసంతకాలమే.

నటి—నిజసుతామణుల కనిష్టుఁడగు పతిని విధించు జనకు లెంత మూఢచిత్తులు!

(తెరలో) ఎవరా యాక్షేపించుచున్నవారు?

సూ—చెలీ! మనమత్తిపోడుపుగా మాటలాడితిమని చీదరించుకొనుచు వణిక్పతి వచ్చుచున్నాఁడు. మనము పోవుదము రమ్ము.

(నిష్క్రమించుచున్నారు.)

ఇది ప్రస్తావన.

శుభమస్తు.

అవిఘ్నమస్తు.

సీతామనోహరము.

———:o:———

ప్రథమాంకము.

———

(వణిక్ప్రతియగు నొకవృద్ధుఁడు ప్రవేశించుచున్నాఁడు.)

వణి.— ఆ! ఎవరు నన్నాక్షేపించునది. అవును ఆక్షేపించ కేమి జగమును మాయుటకు మాకుఁ దుండునా? లేక లేక యీవృద్ధాప్యమునఁ గలిగిన నా సంతానములో నొకరి కేనియుఁ గార్యకరములఁ జేయనైతి. అందులో నా ప్రథమకుమార్తెకు,

ఉ. పెండిలియీడువచ్చినను పెండిలిసేయకయుంటి, రేపటి
ల్లుండివరోభవంబయిన లోకము నింద్యము సేతురిఁటిలోఁ
గొండొకకారణంబునను గూతురు దల్లియు నిప్పుసిద్ధమై
యుండిన యట్టిమేనరిక మెల్లరు కార్యమదెట్లుసాగునో.

నాతోఁ బుట్టువు తనకుమారునకు నా బిడ్డనిచ్చి వివాహముసేయుమని యు లేకున్న మనసంబంధ మింతటితో నంతరించిపోవుననియుఁ ప కుమారులు నాతోఁ జెప్పుకొని కంటఁదడి పెట్టుకొనుటఁజూచి వారి పేదరికమును గుఱ్ఱవాని విరూపమాంద్యగుణములును విచారింపక నే నంగీకరింతునని మాయాఁడువారు నన్ను మందలింపఁ బ్రయత్నించుచుండిరి.

తే. గీ. తెలివిగలయట్టివాఁడైన తెల్విహీనుఁ
డయిన మేనల్లునకొసంగు న్యాయమొకటి
మొదటినుండియు కులమందు ముఖ్యమయ్యె
దాని నే నెట్లు తప్పింతు ధనముకొఱకు.

పోనిమ్ము. ఎటులయిన స్వతంత్రించి చేయుదమన్నను,

తే. గీ. ఆఁడువారలమాటల నవలఁబెట్టి
పనులు నెరవేర్పుశక్తి మావర్ణమునకు
సాగనేరదు కాని యీసమయమందు
నాకు తప్పకవచ్చె కన్యకనుఁగూర్చి.

ఏమిసేయుటకును దరియు తెన్నును తోఁచకున్నయది. ఇచ్చిన నింటిలోనిపోరు ఘనమగును. ఈకున్న మత్సహోదరి కంటనీరుబెట్టుకొనును ఉపరిపరమార్థహానియు సంభవించును.

ఉ. ఏనను బిడ్డ నాసుదతికంతయుఁజెప్పి మనంబుద్రిప్పి సం
ధానము సేయగావలయు దైవముకూడ ననుగ్రహించి నా
చానను దానొడంబఱచి సర్వవిధంబుల మేనయల్లుఁడే
దీనిని బెండ్లియాడుటకు దివ్యముహూర్తము గూర్ప మేలగున్.

(తిరిగిచూచి) అదిగో! అనుకొనునప్పటికే నాభార్యకూడ నిటు వచ్చుచున్నది. కొంచెము నెమ్మదిగాఁ జెప్పినచో వినకమానునా? మేనల్లునకు పిల్లనిచ్చువారికి పుణ్యలోకగతులు గలుగునందురు. భూమియందుఁ బుట్టినపిమ్మట పుణ్యలోకగతులకుఁ బ్రయత్నింపనివారుందురా? కావునఁ దప్పక యొప్పుకొనుననని తోఁచెడిని.

(వణిక్పతిభార్యయగు కమలాంబ ప్రవేశించుచున్నది.)

కమ—(ప్రవేశించి తనలో) నామోహనాంగుని ముఖారవిందము దీర్ఘాలోచనభావమును బొడసూపుచున్నది. దేనినిఁగూర్చియైయుండనో. ఏముండఁగలదు. కుట్టిదాని వివాహమునుగూర్చియే చింతించుచుందబోలు. అయినను గనుఁగొందము. (సమీపించి ప్రకాశముగా) నాథా! మీరేదియో గాఢాలోచన సేయుచున్నట్లు ముఖభావము తెల్పుచున్నది. నేను వినఁదగియుంటినేని సెలవిండు.

వణి—(తనలో) అడిగినప్పుడే చెప్పినచో నంగీకరించునేమో! (ప్రకాశముగా) ఏమియును లేదు. నీకుఁ దెలియనిదేమున్నది.

కమ—విస్పష్టముగాఁ జెప్పనిదే తెలిసికొనఁజాలునంత తెలివి నాకు లేదని మీరుమాత్ర మెఱుఁగరా?

వణి—నీ చమత్కారవచనములకేమి లే. అయినను జెప్పెదను వినుము.

మ. చెలియా! పుత్రికిఁ బెండ్లియాడగుట నీ చేతంబె యుంగఁ దగదా
యలివేణి! మన మేనయల్లునకు నీయున్ సౌఖ్యమున్ జెందు స
ల్లలితుండాతఁడు వానికిచ్చినను నుల్లంబారఁగా సౌఖ్యముల్
తలిదండ్రుల్గని పుణ్యలోకమున నిత్యశ్రీయముల్గాంచెడిన్.

కమ—(తనలో) ఈయనగారికి మొదటినుండియు నీవివాహవిమయాలోచనయే. శరీరకార్శ్యమును కూడ సంభవింపజేసినది పోనిమ్ము. మేనల్లునకిచ్చుటకంగీకరించితిమన్న వారిస్థితిగతులు కన్నులారఁజూచుచు నిష్కారణముపిల్లగొంతుకోయుటకు నామన మియ్యకొనకుండె. ఈసంగతి చెప్పిన నిప్పటి యీయన మనోవ్యథ మఱింత వృద్ధికాఁగలదు. ఏమేనియగుఁగాక (ప్రకాశముగా) మనోనాయకా! మీరు చెప్పినమాట వాస్తవమే. ఏదేనిఁ దగుసంబాధము చూచుకొని శీఘ్రముగా వివాహముసేయుట యత్యావశ్యకము. జాగుచేసిన సాటివారిలోఁ దలవంపులు ఘటిల్లును.

వణి—(తనలో) మేనరికమిచ్చుట కిష్టము లేదనుమాట మిక్కిలి గంభీరముగా వెలిఁబుచ్చినదే! వాగ్గుంభనకు స్త్రీజనములే ప్రథమగణ్యలు. (ప్రకాశముగా) తగినసంబంధము కుదిరియే యున్నదికదా!

కమ—ఏదీ?

వణి—మేనరికము.

కమ—మేనరికమా? తగినసంబంధమే. ఇదియొకటియేనా? యింకేదైన నాలోచించియుంటిరా?

వణి—నాయభిప్రాయము గట్టిగా వానికీవలయుననియే.

తే. గీ. నీయభిప్రాయమును జెప్పు నీరజాక్షి!
జాగుసేయుట మనకుఁ గర్జంబుకాదు

అనతికాలంబునను వివాహంబుసేయు
వలయు నీడువచ్చినపిల్ల నిలుపఁదగదు.

కమ—వారిదరిద్రదేవత మనయమ్మాయినెత్తినఁగూడఁ దాండవమా డుచుఁ గూటికి గుడ్డకు మొగమువాయు నట్లొనరింపవలయునని యా మీయభిప్రాయము. బాగుగనేయున్నది.

వణి—ఆ! నీమాటలకేమి లే.

తే. గీ. ద్రవ్యమునకేమి మనకున్న దానిలోన
వారుకూడను దినుచుందురి వలయునేని
దోడబుట్టినదానిని దుఃఖపెట్టి
పరులకిచ్చిన ఫలమేమి పంకజాక్షి!

కమ—తోడబుట్టినదాని దుఃఖముఁదీర్చుటకుఁ గడుపునఁబుట్టినదానిని వంతఁగుడిపెదరాయేమి? ముందాలోచనలేక మీతండ్రిగారు మీ తోఁబుట్టువును బేదల కిచ్చుటచేతనేకదా యాపె విచారమును మీరు తీర్చుటకుఁ బ్రయత్నించుట సంభవించినది. మీరునట్టిదవి వేకావించి ముక్కుపచ్చలారని మన చిన్నికుమారునకు నిట్టికష్ట ములే కల్పించెదరుకాబోలు. ఇది నాకిష్టము లేదు. మఱియొక సం బంధము చూడుఁడు.

వణి—బాగుగాఁ జెప్పితివి. దానిభారము మనమేమిమోయుచున్నాము? దానికొమరుఁడు మాత్రము మనపిల్లలయట్టివాఁడుకాడా? వానికా ర్యకరములవిషయమై మనమాలోచించుట తప్పిదమా?

కమ—తప్పితమే. అన్నవస్త్రములకు లేక యల్లాడువాని మెడకొక గుది యబండ కట్టినట్లు భార్యాపోష్యమునుగూడ నొప్పగించుట యు చితమా.

వణి—నీయుక్తి నాకంత సమంజసముగాఁ గనుపట్టుటలేదు. భార్యను బోషించుకొనఁజాలనియంతయసమర్థులుందురా? ఏమైనను సరేయీ చిన్నదానిని వానికేయిచ్చి పెండ్లిచేసెదను.

కమ—అట్లుసేయుటవలని నష్టము నాకొకటీయుఁ మీకొకటియు గాఁ

దు. ఉభయులకును సమానమే. ఈ సంబంధమును జేసికొనుట యందు మనపిల్లదానికిఁగూడ బొత్తుగా నిష్టములేదు. అననుకూల దాంపత్యమువలన ముప్పును నప్రతిష్టయుఁగూడ సంప్రాప్తముకాఁగ లదు. ఈడువచ్చినపిల్ల కయిష్టుఁడగువరునినంటఁగట్టుటయుచితంబు కాదు. పిల్లదానినిఁబిలిచి మీరును గనుఁగొనుఁడు. ఈమట్టరికము కూడదని మన సోముఁడుకూడ పలుమారులు ముచ్చటించియున్నాఁడు.

వణి—నీమాటలు నాకుఁ గడునాశ్చర్యమును బుట్టించుచున్నవి.

తే. గీ. లోకమందున నెవరేని నీకు నిష్ట
మాయటంచును బిల్లలనడిగి పెండ్లి
సేయువిధమునఁ గంటిమే చిఱుతగరిత
లరయ నేస్తురె నిజమనోహరుల నెపుడు.

కమ—ఇంటిలో దల్లిపిల్లలకెవరికిని నిష్టములేనపుడు పరమస్వాతంత్ర్యముగ దాయని మీరిచ్చవచ్చినట్లు గొంతునుగోయనెంచుట మీకుమాత్రము మహాగౌరవముకాఁబోలును! కడుపునఁ బుట్టిన పిల్లల నేమమారయనివారు లోకములో మీరుతప్ప యింకెవరును గానఁబడరు.

వణి—(తనలో) ఈమెకు నిజముగా కోపమువచ్చినట్లున్నది. పాపము! యీపె చెప్పెడిమాటలన్నియు సహేతుకములుగానున్నవి. పరమార్థహాని సంభవించునేమోయను భయముచేతను జెలియలిపై ప్రేమచేతను నామనసున జొరకున్నయవి కావున సామవచనంబులచేతనే ఈచానమెప్పించి కార్యము సానుకూలపరచెద (ప్రకాశముగా) ఓకాంతామణీ! నీవును దెలియనిమూఢురాలివలెఁ గోపించెద వేల? ఇటువినుము.

చ. ఘనతరపాపహేతుకము గాదిలియల్లునకీయకుండ నే
ధనికునకో యొసంగుటది తద్దయు నక్రమకార్యమందునున్
వనరుహపత్రనేత్ర పెరవారలకిచ్చిన నేమిలాభ మ
ల్లునకును నొసంగుటే జగతిలో ఘనకార్యము కాదె నీమణీ.

కావున,

తే. గీ. కట్టవానినిఁగూడను గొంతయడిగి
కార్యనిశ్చయమును సేయఁ గడఁగవలయు
నన్ని కార్యమ్ములున్నను నన్నుతాంగి
వని బిలిపింపుమిపుడు సత్వరముగాను.

కమ — ఈగొడవ నాకేల? నేనుబోయి పిల్లవానినిఁ బంపెదను. మీరి రువురు నాలోచించి కార్యనిశ్చయము జేసికొనుఁడు.

వణి — మంచిది నీవట్లుచేయుము.

కమ — (నిష్క్రమించుచున్నది.)

వణి — ఈ బాంధవ్యమునుగూర్చి వీరికింత పట్టుదలతగునా? పేదలనికదా వీరు సెప్పెడియభ్యంతరము. కలిమి లేములు కాపురము సేయు నా? బందుగొడలనుగావచ్చు నోడలుబండ్లనుగావచ్చును. ఇదిగాక కుదిరియుండుటేమో, యాసంశయమునుదీర్చుటకు వాఁడౌషధము సేవించుచునేయున్నాఁడుకదా! అయినను గట్టివాఁడేమి సెప్పునో కనుఁగొందము. (తిరిగిచూచి) అదుగో వచ్చుచున్నాఁడు.

(సోముఁడు ప్రవేశించుచున్నాఁడు.)

సోము — (ప్రవేశించి) తండ్రీ! నమస్కారము. నన్నేటికిఁబిలిపించితిరి?

వణి — నాయనా రమ్ము కూరుచుండుము. నీతో నొక్క విషయంబున నాలోచించుటకునై పిలిచితిని సావధానముగా వినుము.

సోము — (తనలో) మాతల్లిగారు నాతోనంతయుఁ జెప్పియే పంపినదికదా ఆవిషయమునే మరల ముచ్చటించును. ఈసందర్భములో నమ్మగా రియభిప్రాయమే సమంజసముగానున్నది. అయినను దండ్రిగారేమి చెప్పుదురో గనుగొందము. (ప్రకాశముగా) జనకా! సెలవిండు.

వణి — (తనలో) వీనికింతయు తల్లి నూరిపోసియే యుండును. అయినను జెప్పిచూతము. (ప్రకాశముగా)

ము. తనయా నీదు సహోదరీమణిని సీతారత్నమున్ బావ రా
మ సుస్నేహకు నొసంగి పెండ్లిసలుపన్ మోదంబుగల్గెన్మదిన్

మనమారీతిని సంప్రతించుటకు మీమాతనిటఁ బిల్చితిఁగ
జనుమార్గంబును నిశ్చయింపుము కులాచారంబుపోకుండఁగ.

సోము—(తనలో) విన్నదానికంటె నధికమగు సంగతు లేవియును లేవు ఈయనకు మేనల్లునకే యీవలెనన్న పట్టుదలయేలకలిగినదో తోఁచకున్నది. ఇట్లనిచూచెదను (ప్రకాశముగా)

తే. గీ. తండ్రినియమముంచు విధినన్యథాకరింపఁ
దప్పటంచును దెలిసియుఁ జెప్పుచుంటి
నీకువచ్చినపిల్లల యిష్టవిధిని
జరుపఁబూనుట కర్జంబు జనకమనకు॥

వణి—(తనలో) అహా అనుకొనినంతయు జరిగినది తనయిష్టమునంతయు వీనికిఁగూడ నూరిపోసియేపఁపినది యించుకకోపగించి చూచెదను. (ప్రకాశముగా)

తే. గీ. ఓరిమూర్ఖుఁడమితిమీరి నోరికెట్లు
వచ్చునట్లాడుచుంటివా భయమువిడిచి
సంప్రతింపుగ నడిగినఁజలముమిగిలి
యడ్డదిడ్డంబులాడెదవా ఖలుండ.

సోము—(తనలో) అయ్యో నాజనకుఁడునన్ను నిష్కారణముగఁగోపగింపఁబూనినాఁడే యీయనగారిపద్ధతి నాకుఁదెలిసినప్పటి నుండియు నింతే తాఁబట్టినకుందేటికి మూడేకాళ్ళనుటయే కాని యాలోచన యెంతమాత్రమును లేను. (ప్రకాశముగా)

తే. గీ. కోపగింపకుమయ్యనేఁ గుఱ్ఱదాని
నడిగివచియింతునింకొక్క యామమునకు
జనకయాలోన వేఱొక్క పనినిఁజూచు
కొనుచుతొందర పడఁగార్యమునకు మేలె.

వణి—(కోపముతో) కుఱ్ఱవానినడిగిన పిమ్మటఁ జెప్పెదవా నీయిష్టమును నీవారి యిష్టమును లేనిచో నేనికార్యమును సేయఁజాలనేమి? పిలిచి యడిగితినిక దాయని విజ్ఞాపిగుచున్నారు కాఁబోలును కానిం

డు. మీర లెట్లడ్డగలరో చూచెదఁ గాక.

సోము-(తనలో) అయ్యో! యీయనకీ దురాగ్రహ మేలొకో ముందు వెనుకల నించుకయు నాలోచింపకున్నాఁడే యిట్లగుగాక (ప్రకాశముగా) తండ్రీ! మీ ప్రయత్నమును గాదనఁజాలువా రెవరు? పెండ్లియైనపిమ్మట యావజ్జీవమును మగనిదాస్యములో నుండవలసినదికనుక నా సహోదరి యభిమతమును గూడఁ దెలిసికొని వధియింతునంటిని యిందేమి తప్పిదమున్నది.

వణి—తప్పిదమేమియును లేదు లెమ్ము.

క॥ ఏమైనను మేల్లున
కీమగువను నీయ నిశ్చయించితి మీరున్
భామామణి యొప్పకటుల్
సామంబునఁ జెప్పిరండు చయ్యననిటకున్.

సోము-మీరు నిశ్చయించిన పిమ్మట నేనడిగి చెప్పవలసిన దేముండును. చెప్పినదానిని సరియయినయాలోచనలోఁ బెట్టనపుడు నేనేమి సేయగలను. అననుకూల దాంపత్యము కులమును జెడఁగొట్టుననుట మీరెఱుంగనిది కాదు. తక్కినకులములమాట యెట్లున్నను మనకులపువనితలలో నే కారణముచేత నేమి చెడునడతనడిచినవారరదు అట్టియెడ.

క॥ అంసియు నరయకయీగతి
జెఱుతేఁపుఁ బంతమున కాని నెట్టికులమ్మున్
జెఱుపఁదలంచుట తగవే
గఱితలసాహసము చేతఁ గల్పింపదొకో॥

వణి—నీమాత్రము నాకాలోచన లేకపోలేదు తెలిసియుఁ దెలియని నీప్రసంగమును విస్తరింపకుము నేను గార్యాంతరమునకుఁ బోయి వచ్చునప్పటికి యింతయును సిద్ధము చేసి యుంచుము. రేపటి యష్టమీ బుధవారమునాడు మంచిముహూర్తము కలదని మనపురోహితుఁడు నాతోఁ జెప్పియున్నాఁడు విచారించి వచ్చెదను.

(నిష్క్రమించుచున్నాఁడు.)

సోము — అకటా పూర్వకాలపు హిందూమతోద్ధారకులు బాల్యవివాహములును వధూవరుల యిర్వురి యిష్టమును విచారించక తలిదండ్రుల యిష్టానుసారము గావించు వివాహములును జేయవచ్చునని నియమించుట ప్రస్తుతకాలమునకు మిక్కిలి విపరీతమయి పరిణమించినది. అట్లుజరుపుచుండుట చేతనేకదా.

చ. సరసిజనేత్రులందు వ్యభిచారము హెచ్చి తటస్థమైనచో
పరులనుగాసి వెట్టి బలవన్మరణంబుఁ గాంచగల్గుని
ర్వ్యారకు నయిష్టమైనపుడు భూమినివింతలు పుట్టుటన్న న
చ్చెరువగునే గ్రహింపకిటు శీలముబాపుట యుక్తమానొకో.

అయినను జిన్నవాఁడనగు నేనేమిసేయఁగలను? ప్రాకారణముగా నాతండ్రిగారు నన్నాదరము చేసి యుండిరి. ఇప్పటికయినను పెద్దలందరు నొకమాట ననకొని ప్రస్తుత ప్రపంచస్థితికిఁ దగినట్లు వివాహములు గావించినచో నెంతబాగుగానుండును (తిరిగిచూచి) అరుగో మాయమ్మయు నాసహోదరియు నిటువచ్చుచున్నారు. ఏమాలోచించుకొనిరో తెలిసికొనియెదను.

(కమలాంబయు నాపెకూతురు సీతారత్నమును ప్రవేశించుచున్నారు.)

సోము — అమ్మా నాన్నగారు కొండొక కార్యమునకయి యవలకుఁ బోయినారు తాను తిరిగివచ్చునప్పటికి మనము ఘ్వరమునాలోచించి ఆయన యిష్టానుసారముగా జరుపుటకు సిద్ధముగానుండవలయునట అమ్మా. యితో నిటియంతయుఁ జెప్పితివా?

కమ — ఆ! నేను చెప్పవలయునది. నీవుకూడ చెప్పి లేదని పించుకొనము

సోము — (తనలో) జనకునాజ్ఞ నిర్వహించక తప్పదుగదా నావిధిప్రకారము నేను చెప్పిచూచెదను. (ప్రకాశముగా)

కమాచిరాగము — ఆటతాళము.

(బాలరావేమట్టు)

చాననిన్న మేనబావకు సలలితంబుగ పెండ్లిసేయఁగ।
జనకుమనమున నిశ్చయించెను సమ్మతింతువె చెలియలా॥ చాన

సీత — అన్న నన్ను అన్న జేయఁగఁ గన్నతండ్రికి [illegible]గఁగా।
ఇన్నియేటికి నన్ను తని కీతు నన్న మాడిసెన విన్నవింపుము॥ అన్న
సోము — ఎవరు సెప్పిన చెవినిఁ బెట్టకు యువతి నీదగు కర్మవశమున
నవసరంబుగ నెవియుఁ జూడక కువలయాక్షి రోకోవ మొందుచు
సీత — ముందు వెనుకలఁ జూడ నెంచక మందుఁడైన వానికి నొసంగిన।
నెందునో యేవేళనో నా యిందుశేఖర లోకమే గద॥ అన్న
సోము — జనకు నానతి మీరఁ బోకుము వనితకుఁ గాతిగ లెదుగా।
జనన మొందఁగఁ జేయు వేళను వనజనేత్రుఁడు వ్రాయు రీతిని॥ చాన
సీత — విధివశంబునఁ బృథివిలోఁ బసి యధమువిధమును గూర్చి చింతిల।
వృథయకా కేటు మనలకు మనోరథమ్ము తీరును సోదరా॥ అన్న
సోము — (తనలో) అక్కటా! ఈపె మనోనిశ్చయము కడు లెస్సగా నున్నదే
నా తండ్రిగారికిని నా చెలియలికినిఁ గల పరస్పర భేదాభిప్రాయముల
బట్టి చూడ దురంతమగు నొకయల్లరి పుట్టు ననితోఁచుచున్నది. నాశక్తి
కొలఁదిని ప్రయత్నించి యీమె యొక్క యభిప్రాయమునుఁ మార్పఁ
జూచెదను (ప్రకాశముగా) అమ్మాయి (ప్రతి మాలుటన భిసయించుచు)

తే. గీ. ఆడువారికి స్వాతంత్ర్యమన్న మాట
నున్న యనినీ వెరుంగవే చిన్ని చెల్లి
తండ్రి మాటను మీరుట తగవు కాదు
చనుపఁ గొన్నట్టి నీబోటి సుదతి కెపుడు॥

సీతా — అన్నా నీవు కూడ నిష్కారణముగా నన్ను కోపగింప నెంచితివా?

చ. వనితకుఁ బుట్టువాదిపదివత్సరములొప్పఁగ మీరుదాఁక త
జ్జననికిఁ దండ్రికిన్ వశఁ జెందము పై మృతి నొందుదాఁక భ
ర్తకు మతిపుత్రులోఁ గనినఁ దద్దయుభీతిలు నుండుచందముఁ
వనజభవుండు వ్రాయుటది పాశికవృత్తి యకాక న్యాయమే.

కన్నతలిదండ్రులు గాని చేసికొనిన భర్త గాని కడుపున పుట్టిన బిడ్డలు గా
నియాఁడు దానికే మగడగా నుండి వారికనుకూలమగు విషయములన
న్నిటిని విచారించి నెఱవేర్తురని యేకదా స్త్రీలకు స్వాతంత్ర్యమును నియ

మించినది. తద్భిన్నాచరణులైన జననీజనక భర్తృపుత్రాదులకు కాంతాజనములు మాత్ర మేలలోఁబడవలయును?

సోము—అమ్మాయి! తండ్రిగారుమాత్రము నీకేమి యుపకారము చేయుచున్నారు? నిష్కారణముగ నేలతర్కించెదవు.

సీతా—ఆన్నా? ఇంకేమి చేయవలయును. ఇట్టిప్రయత్నములు చేతనే కదా లోకములోని స్త్రీసంఘములో ననేకులకు దుర్వారమగు దుర్గతులు సంభవించుచున్నవి.

సోము—ఎందువలన?

సీతా—ఎందువల్లననియా? ఇటువినుము.

తే. గీ. మగువకిష్టంబు లేనట్టి మగనిఁదెచ్చి
పెండ్లి సేయుటచేతనే బిసరుహాక్షు
లందుఁబెక్కురుగుణహీనలగుచు వ్యభిచ
రించి శీలంబు పాడొనరించుచుంద్రు॥

శా. ఈరుక్ జోడయి యొండొరుల్ వలచి స్నేహేచ్ఛన్ వివాహంబునై
కూర్మిన్ గుడ్డకు లోపముండక మహాగోష్ఠ్యంబుగా దంపతుల్
క్రీడన్ సల్పుచు గాఢమోదవలపునన్ రేయింబవల్ వచ్చుచో
బాధంబుద్ధులు పుట్టునేపడతు లవ్యక్తంబుగా నుందురే.

ఆఁడుపిల్లల బాధ్యత వహించినప్పుడు జననీజనకు లివియన్నియు స్వయముగా నాలోచించి తమ విధ్యుక్తము కాఁ జూచి వారి నిర్ణయములు పుత్రికలచే నెట్లంగీకరింపఁబడును.

కమ—నాముద్దుపట్టీ! నీమరిపెమును పెళ్లించుటకేగదా నీతండ్రిగారి ప్రయత్నమునకు, బూనుచున్నది. నీమంచిచెడుగుల నాయనమాత్రము విచారింపకుందురా.

సీతా—(తనలో) తండ్రిగారొనర్పఁబూనినది తనకయిష్టమైనను భర్తృతిరస్కారమునకు వెరచి పైకూరకిట్లనుచున్నది. (ప్రకాశముగా)

శా. అమ్మా మీసుతవిన్నపంబొకటి న్యాయంబైన సద్బుద్ధిఁజే
కొమ్మా సుందరవిగ్రహుండగుచు నాకుం జోడునౌవానికి

నిమ్మా మేనరికంబటంచనను నట్టేటం బడఁ ద్రోయమో
దమ్మా నాకు సుఖోదయమ్మునకు గాదా పెండ్లిగావించుటల్.

తే. గీ. అమ్మ నవమాసములు మోసి నట్టినీవు
దయను విడనాడినావె నాతండ్రివలెనె
మీకు నిర్వ్యరకునుగాని నాకు భూమి
పైన మనియున్న నొక్కింత ఫలముగలదె.

క. ఆజన్మాంతము పతికే
యోజ్జదగు సేవసేతు నెల్ల మికతనర్
నాజన్మంబిటు దుఃఖపుఁ
భాజనము గసేయు మీకుఁ బాపముగాదె.

(బేహాగ్ రాగము - ఏకతాళము)

(భూపతిమా పరితాపముదీరిచిమట్టు)

సోమ — సోదరినీదగు వాదములను విడి। సాదరమున సమ్మోదముగను మా
కాదన నీకేదయినా। రాదగు లాభము కనఁబడఁ జాలదు ॥సో॥

సీతా — ఏటికి బూటక మీగతి చేసెదు। తేట తెల్లముగఁ దెలిసియు మో
మోటమున నా। మాట వినక। జేటగు సోదర చెప్పకు మీ యెడ॥ నే॥

సో - ఈ యొకనాయన చేయుటమానదు। చేయను పాయము చెల్లదు సుమ్మి
దాయలలో హేయముగాదా! యో చెల్లెలతప్ప కవినవమా.

సీ - అనయము వనితలకనపాయమ్మగు! పనిబూనుట యేఘునవగుఁగా కెటు
తినదగు వర్తనమును మా। ననిచోఁ గాఁదగు పనిచూచెదపై.

వణి — (ప్రవేశించి తనలో) ఓహో మా సీతారత్నము మాటలు బహు
కఠినముగానున్నవే. ఆపెకీసంబంధము బొత్తుగా నిష్టము లేదనుట
యే నిక్కముగాఁ గనఁబడుచున్నది. అయినను న్యాయముగా నేను
బోయి నాలుగు వేలరూకలు నగలక్రింద నిచ్చునటు లేర్పఱచి మాట
యిచ్చివచ్చితినిగదా! తప్పుటెట్లు? వీరిసంభాషణ వినినట్లే నటిం
చి కర్తవ్యమును దెల్పెద. (ప్రకాశముగా) కుమారా! సంబంధ

ము నిశ్చయించుకొనివచ్చితిని. కట్టుబాటులన్నియు మన కనుకూల
ముగానే కుదిరినవి.

చ. అనువుగ జేసివచ్చితి సహస్రచతుష్టము రూప్యముల్ నగల్
మనకొకచీరలైదు మరి మంగళహారతిపళ్లెరంబునం
దున శతరూప్యముల్ పయిచతుర్దగునున్ నడవళ్ళక్రింద మూ
కెనిమిదివందలేర్పఱచి యీబహుళాష్టమి లగ్నముంచితిన్.

తే. గీ. మనప్రయత్నంబులన్నియు మనముచేసి
కొనుట యావశ్యకంబయ్యె కొమిరిఁబెండ్లి
కూతుజేయింపు మెల్లుండి గుసుతరముగ
నలరి తరలివచ్చెదరు వియ్యాలవారు.

కావున, నీవు తత్క్షణంబ ముద్రాలయమునకేగి శుభపత్రికల నచ్చొత్తిం
చి బంధువులందరికిఁబంపి యాహ్వానము పఱుపుము.

సో—తండ్రీ! చిత్తము సెలవుగైకొనెదను. (నిష్క్రమించుచున్నాడు)

వణి—కాంతామణీ! నీవు కడుజాగరూకురాలవై పనిబాగులవారిచే
ప్రయత్నమంతయు సిద్ధముసేయింపుము. కార్యనిర్వాహకమంతి
యు నీవలననే కావలగినది. ప్రతిష్ఠాప్రతిష్ఠలు మనసత్తిపై బడును.
నీవిక తడయక పొమ్ము.

కమ—నాథా! మీయభీష్టమున కన్యధాకరించువారెవరు. (నిష్క్ర
మించును.)

సీతా—(తనలో) నాయభిప్రాయము జనకునిచెవినిగూడ బడవైచి
యుంచుట యుక్తమని తోచెడిని. (ప్రకాశముగా)

తోడిరాగము—ఏకతాళము.

(మేరకాదునామనవివినుము మట్టు)

మేనరికమీకొనకునుజనకా!
మనోంబుజమ్మున బూనకకినుక॥ మేన॥
నామనంబునందువలవని పూరుషునకు
నన్నొసంగుటన్నమీకు గన్నతండ్రిలక్షణంబ॥ మేన॥

వణి—(తనలో) ఓహో! ఈపె తనయభిమతంబును నాకుకూడ దెలుప సాహసించినదే. ఇందున కెడమీయకూడదు. (ప్రకాశముగా) ఛీ! నిర్భాగ్యురాలా! సిగ్గునువిడనాడి నాతోఁగూడ నడ్డదిడ్డముల జెప్పుచుంటివా! చాలు నిక నోరుమూయుము. (నిష్క్రమించుచున్నాఁడు.)

సీతా—అకటా! కన్నతండ్రిగదాయని నాయభిమతమును జెప్పికొనబోవ సహజమునకుమించిన కాఠిన్యమునువహించి నాజనకుండు ఛీదరించుకొనుచు నావలకుఁబోయెను. ఇక నా మొరాలకించువారెవరు? భూమియందున సృష్టించునప్పుడా స్రష్ట నానొసట కట్టువ్రాసెనో యట్లుజరుగును. నేను చింతించినఫలమేమి? నాయిష్టదైవంబగు శంకరునిఁ గూర్చి యించుక ప్రార్థించుకొనెదను.

తోడిరాగము—ఏకతాళము.

(శంకరాభోవరా పాట్లు)

ఈశ్వరా కావరా।
నామనోరథంబుదీర్ప రారావేగ॥ నీశ్వ॥
అనయంబునిన్ను నే మనయందు నెంచెద।
ఘనమగబోవర కామాంతకావేగ॥ నీశ్వ॥
నన్నునొక మూర్ఖునిమెడ గట్టజూచెను।
జనకు నెమ్మనంబు మరలింపరావేగ॥ నీశ్వ॥

ఇది శ్రీపత్తాశినాగుని వీరమల్లయారాధ్య
విరచిత సీతామనోహరనాట
కంబున ప్రథమాంకము.

శుభమస్తు.

అవిఘ్నమస్తు.

సీతామనోహరము

ద్వితీయాంకము.

(విష్కంభము.)

(రమణి, సువదనలను యిద్దరు చెలికత్తెలు ప్రవేశించుచున్నారు.)

రమ — సఖీ! మనసీతారత్నము పెండ్లి చేసికొనననని బిఱ్ఱబిగిసి చివఱకు మేన బావగారినే కట్టుకొన్నదే మొదటనే బెట్టుసేయకయున్నచో గౌరవముగా నుండెడిదిసుమా!

సువ — ఆమె కిప్పుడుమాత్రము గౌరవహాని యేమి సంభవించినది? ఆమె పట్టుదలకేమియు భంగము కలుగనేలేదు.

రమ — భంగము కలుగలేదా? బాగాయె నీపలుకులు మిక్కిలి వింతగానున్నవే పెండ్లికిని మొన్నగర్భాదానమునకునుగూడ పేరంటము సేసిన నీకు మతితప్పుచున్నదా యేమి?

సువ — పెండ్లియైనంతమాత్రమున ననే యాకెకుఁ బెనిమిటియైనాఁడను కొంటివా యేమి?

రమ — ఏల కాఁడు? ఎట్టివాఁడగును?

సువ — సీతారత్న మతనిని మనస్ఫూర్తిగా వరింపకుండుటచే నతఁడు భర్త కాఁడు కన్యాపురుషు లిరువురును పరస్పరానురాగము కలవారయి యొండొరుల వరించునపుడు భార్యాభర్తలగుదురు. స్వయంవరము కానిది యితరులు బలాత్కారముగ వేడుకలు గావించుకొన్నంతమాత్రమున నది పెండ్లియగునా? అట్టి స్త్రీపురుషులు దంపతులగుదురా.

రమ — దంపతులే కానిచో సీతారత్నము గర్భాదాన వైభవమున కెట్లొడఁబడినది?

సువ—అదియును బూటకమే. ఆనాఁడు కల్పితభర్తయగు సీతాపతికిఁ బరాభవముతప్ప మఱేమియుఁగాలేదు.

రమ—చెలీ! యీచరిత్రము కడుసద్భుతముగా నున్నదిసుమీ! ఎటువంటి పరాభవము జరిగినది?

సువ—ఆసిషేకమహోత్సవమునాఁడు తల్లి మొదలగు స్త్రీజనముల ప్రేరణముచేఁ గొందఱు స్త్రీలు పట్టి బలవంతముగా సీతారత్నముగదిలోనికిఁ దోయఁబడిన పిమ్మటఁ గవాటమును మఱియొక కాంతారత్నము బంధించినది.

రమ—తరువాత నేమి జరిగినది?

సువ—మన చెలికత్తె లోపలికిఁబోయి నిజమనోహర సంయోగావాప్తి కొఱకయి పునికతోఁ బరమేశ్వరునిఁగూర్చి ధ్యానించుచు యోగముద్రధరించి యొకమూల గూర్చుండెను. అప్పుడా నిరర్థక పురుషుఁడు సీతారత్నముయొక్క యసమాన యోగినీవేషమును గాంచి మనంబున నచ్చెరువొంది సాగిలి పాదాక్రాంతుఁడై యంతటి నుండియు నాపె పరిశంకనయే తలపెట్టక కొండొకగదిలోఁ దనగుట్టు బయల్పడకుండునటుల నిద్రించుచుఁ గాలము గడుపుచున్నాఁడట.

రమ—ఇదంతయు నీకెవరు చెప్పిరి? యీయుదంతమంతయును నమ్ముటకు శక్యము గాకున్నదే!

సువ—నీయట్టి మూర్ఖురాండ్రు కటులనే కనఁబడుచుండును లెమ్ము. ఇది నాతో మన సీతారత్నమే రహస్యముగాఁ జెప్పినది. మరల నెవ్వరితో ననకుసుమీ?

రమ—లేదు సీతోడు. నిజముగాఁ జెప్పుము కాని నిజమనోహరసంయోగావ్యాప్తికొఱకంటివే యానిజమనోహరుఁడెవఁడు?

సువ—అతఁడు మన భుజంగరావే.

రమ—అటులనా? వారిరువురికి నీడును జోడును చక్కఁగా సరిపోయినది కాని వారికి సంయోగమెట్లు సంభవింపఁగలదు.

సువ—దానికిఁ దగునేర్పాటు గావించియే యిటు వచ్చుచున్నాను. బ

పలుస్వల్పకాలమునసే యాతఁడు రాఁగలఁడు. వీరిరువురకును గూటమి సంభవింపఁగలదు. నీవేమాతువు లెమ్మా.

రమ—వీరిరహస్యసంయోగము బయల్పడిఁచో లోకులీ యిరువురిపై వ్యభిచారదోష మారోపింపరా ?

సువ—ఆరోపింతురుగాక పాపింపక మాయాచిత్తులైన లోకులేమను కొన్న నేమి లాభము పరలోకదూష్యము కాదుకదా.

రమ—లోకులమాట నటుంచుము ఈపెయొక్క జననీజనకులు మాత్రము దీనికి సమ్మతించి యూరకుందురా ?

సువ—ఊరకొనకున్న నీపాపము తయు వారిపాలే యగును బలాత్కారముగా నొకరి కంటఁగట్టుటకు వీరికధికారము కలదా ?

రమ—అటులైన నీవిప్పు డెచ్చటికిఁ బోయెదవు ?

సువ—ఈసమీపమునసే యుద్యానవనమందు మనసీతారత్నమున్నది. పోయి యాపెను గలిసికొందము రమ్మా. (నిష్క్రమింతురు.)

(ఇది విష్కంభము.)

(ఉద్యానవనమందు సీతారత్నము ప్రవేశించుచున్నది.)

ఫరజు రాగము ఆటతాళము.

(సౌరాష్ట్రనారీ మట్టు)

అకటమదనా యిటులుతగునా ॥అ॥
సుకుమారినగునన్ను గికురింపనగునా ॥య॥
సరసిజనేత్రుని సాన్నిధ్యమునకు
వరకథానుచేర్చి తరియింపరాదా ॥ య॥
అగుడగునామనోహరసంయోగమున
దిరుగుచుసంతోషభర మొందకుండ ॥న॥
రావుకులార్ణవ చక్రభుప్రభుజంగ
రావుకౌఁగిటఁ లరా రకమునుపే ॥య॥

పదునుటమ్ముల నెదఁగ్రుచ్చుచున్న మదనుని గుదురులేనము నన్ను

త్రిదశలోకమున కంపునట్లున్నదిగాని బ్రతుకనిచ్చునట్లు లేదే! ఏమి సేయఁగలను?

ఉ. రావ్రకులాబ్ధిచంద్రుఁడు సుర్రపతభాసమదేహుఁడర్యుఁడు
భావజరూపవిగ్రహుఁడు ఫణ్యాకలాబ్జగంధుపవిత్రుఁడు సం
భావితమైత్రిపాత్రుఁడు కృపారసమూర్తి భుజంగరాయశో
భావహనామకుండునను భావజకేళిని దేల్పరాడొకో॥

సీ॥ రాకున్న నీరీతిఁ బ్రాణముల్నిలుపంగఁ జాలుదునిఁకనిమేసంబుగాని
ప్రాణముల్బ్రిన భావజతాప మెక్కరణి నే భరియింతుఁ గలతమాని
భావజతాపంబు భరియింపఁగల్గినఁ బేరాసపోవునే పెరుఁగుగాని
ప్రేరాసపోయిన నారామచిత్రిమూల్ మరపురానిచ్చునే కలపుగాని.
తే. గీ. మరపువచ్చినమాత్రాన మంతనంబు
విడువనేర్తునె యౌవన వేదనంబు
పట్టిపల్లార్చుచుండంగఁ బ్రాణసమితి
నిలుచునను మాటయానవట్టి కల్లమాట.

ప్రాణాసక్తి త్యజించిన మనసునకిట్టి సంకటములుండవుగదా? (హాశ్చర్యము) ఆహా! ఇతలోనే యింతతొందరపాటు నాకుఁ జెల్లునా? నాచెలిమికత్తెయగు సువదనరుపంపియుంటిని యాపె యేయుక్తి యొప్పన్ని నామనోహరుని నాకడకుఁ గొనితేఁగలదు.

సీ. ఔఁదమా నీకు నానందంబుగలుగుచు
గొందలంబందకు జెందుశాంతి
హృదయమా వెఱవకు సదయుఁడునినుఁ జేరి
ముదమొందఁగాఁ జేయుఁ గొదువఁదీర్చు
చిత్తమా భయమేల హృత్తటంబునఁ జిన్న
పాత్తునీ చెలికాఁడు కత్తలమున
మనమ భీతిలఁబోకు మనసిజరూపుఁడు
కనినిన్నుఁగూడి మంతనములాడు

తే. గీ. నీదుగాఢానురక్తియు నీదుచెలిమి
కన్నె తెలుపఁగఁ జని నీ నిమిత్తమిపుడు
సుతయోగ్యను బొందుము పంతనొంద
నేల యరుదెంచె ధన్యుఁ గూడు కాలమిపుడు.

ఏమో! నాలో నేను సరిపెట్టుకొనుటయే కాని యిదియంతయు జరుగునా? నా మనస్తాపము తీరునా?

తే. గీ. నామనోహరుఁ గూడి కామకేళిఁ
దేలు కాలంబు నాకుఁ బ్రాప్తించువాఁక
మదికి నూరట జనియించి యదటపడు నె
ఘనతరంబైన కలతను గాంచుఁగాక.

కలతను గాంచుట నిక్కమే కాని ఫలము గనుట యదృష్టసాధ్యము. వజ్రపంజరమును బోలిన యీమామగుపై కతఁ డెట్లు రాఁగలఁడు?

క. శ్రీరామానుజుఁ బోలిన
యారాఘవుఁడేలిను కోదండ పార్థమానను నీ
యూరామపుఁగొదల్కఁగ నిలిసి
మూఁగాగమునమున దేలు మార్గము గలదే.

దశగ్రామము నంతను ఘటనాఘటనసమర్థుఁడునగు నీశ్వరుని కరుణ నా యందున్నచో నీపని నెఱవేరక పోవునా?

ఉ. ఓపరమాత్మ! శంకరుఁడ! మోహనలావణ్యసమానపోషమ
త్తాపము దీర్పఁగాదగు నుదారముఖంబున భుజంగరాజుఁ న్
దాపుఁ జేర్చి తాపులను దప్పఁగ నుండిన నాదుప్రాణముల్
నీవృథుశక్తిచే మరలఁ గల్పఁగ వేఁడెద నాదరింపవే.

(తిరిగిచూచి) అదిగో! నా చెలులిరువురును నా మనోగతకార్యమును నెఱవేర్చి యిటువచ్చుచున్నారు. ఎదురుగాఁబోయి యడిగెదను. (అని లేచుచున్నది.)

(రమణి, సువదన లిరువురును ప్రవేశించుచున్నారు.)

(ఎదుటకువచ్చి కౌఁగిలించుకొని) సఖులారా! కాయయా? పండా?

సువ — ఫలవంతమయిన నీమనోభూజమునఁ గాయ లేలయుండును కండే

సీతా — అటులయిన వచ్చియున్నాఁడా.

సువ — ఇద్దఱును గలిసి వచ్చుచున్నారు.

సీతా — ఇద్దఱెవరు?

సువ — నీమనోహరుఁడును వానిసహచరుఁడగు విదూషకుండును గలిసి వచ్చుచున్నారు.

సీతా — (సిగ్గుతో) చేటీ! తానువచ్చెడుపనికి పరపురుషునితోఁగూడి వచ్చుట కెట్లంగీకరించినాఁడే.

సువ — (నవ్వుచు) నీవు పూనుకొనినపనిని మాతో నెట్లు సంప్రతించి నెఱవేర్చుకొనుచుంటివో యట్లే.

సీతా — నాప్రాణసఖులరగు మీకును నాకు నభేదగుణ ప్రతిపత్తిగలిగి యుండుటచే మీకెఱిఁగించుట కొప్పుకొంటిని.

సువ — వారును బ్రాణస్నేహితులగుటచేతనే కలిసి వచ్చుచున్నారు.

సీతా — చేటీ! యాతని యెదుట నామనోహరునితో మాటలాడుటకు సిగ్గుచే నోరు రాదేమో యని భయమగుచున్నది సుమీ.

సువ — మీరిరువురును మాటాడు సమయము వచ్చునరికి మావలెనే యాతడును దొలఁగును. నీకాభయ మక్కఱలేదు లెమ్ము.

సీతా — (సంతోషముతో)

తే. గీ. ఎన్నిజన్మములెత్తిన ఋణముతీర్పఁ
జాలనంతటి సాయంబు సల్పినావు
నిన్నుఁబోలిన చెలికత్తెలున్న వనిత
కావయంతయు లోపంబు నావహిలునె.

సువ — నీస్తోత్రపాత్రములకేనహర్హురాలనుగాను. చెలిమికలయప్పుడొండొరులు సాయమొనరించుకొనుట విధికదా నన్నేటి కగ్గించెదవు. అదుగో నీచెలికాఁడు వచ్చుచున్నాఁడు నీప్రయత్నమునసీవుండుము.

సీతా — ఏడీ నాకుచూపించుము.

రఘు — అదుగో కనుచూపుదూరమున నారాజమార్గమువెంబడి హితునితోఁగూడి వచ్చుచున్నాఁడు.

సీతా—అవునే మున్నొకసారి నేనీతని జూచినప్పటికంటె నిప్పుడు మఱి యు దేజముఁగలిగి ప్రకాశించుచున్నాఁడు.

సువ—వయోవతివగు మదనావేశమునఁజూడ నీదృష్టికి నీవలపుకాఁ డటులనే కనబడును లెమ్ము.

సీతా—అటుకాదు. నిజముగా వానికి తేజము హెచ్చినది.

తే. గీ. అతనిధీరత యాతనియంద మతని
ముఖవికాసము వెడదయొమ్మునుగనంగ
సమరనాయకుఁడో కాక కమలశరుఁడో
యనుచుఁదోఁచెడు తనుకాంతి యమరియుండ.

సీ. వానిపక్కను జేరి పరిహాసములనాడు
తరుణిభాగ్యము నెన్న తరముగాదు
వానికౌఁగిటఁ జేరి వదనంబుముద్దాడు
వనితమోదము నెన్న వశముగాదు
వానిపజ్జనుపంశి బంధనారతిదేలు
వెలదిసౌఖ్యము నెన్న వీలుకాదు
వానిముంగిటనిల్చి ప్రణయోక్తులను బల్కు
కాంతతీరెన్న శక్యంబు కాదు.

తే. గీ. వానిముంగురుల్ మునివ్రేళ్ళవలన దువ్వ
నతివయుల్లాసమెన్న సాధ్యంబు కాదు
మగువ నీదైనచాతురీ మహిమచేత
నట్టిచెలి కానిపొందు నా కమరనుండె.

సువ—చెలీ! యాతఁడు దగ్గరఁజేరకమునుపే నీలోనీవ యువ్విళ్లూరు చుంటివేమే? మనసునంతగా బట్టజాలకున్నావు కాఁబోలు.

సీతా—అవునే. అదేమికారణమో కాని నాశరీరము పులకాంకురమ యి పట్టరానిసంతోషమున మైకము గ్రమ్ముచున్నదే. కన్నులు మూసికొనివచ్చుచున్నవి.

సువ—అటులయిన నీతిన్నెపయిఁ బరుండుము. మేమిరువురము నిందుకై శైత్యోపచారముల నొనర్చుచుండెదము.

సీతా—(కన్నులు మూసుకొని పరుండును.)

సుమ—ఓసీ రమణీ చూచితివా! దీనికి మదనతాపజ్వరమున నొడలెట్లు క్రాగుచున్నదో రమ్ము మనము కొంచెము శైత్యోపచారముల నొనరించుదము.

రమ—(ఒడలుపట్టిచూచి) పాప మెంత వేడిగానున్నది. నేనుబోయి మంచిగంధమునఁ బన్నీరు గలిపి తెత్తునా?

సుమ—శీఘ్రముగాఁ గొనిరమ్ము. నీవు వచ్చువఱకు నేనుపచరించుచుండెదను.

సుమ—అయ్యో! భుజంగరావు తనసఖునితో ముచ్చటించుచున్నాఁడు నేనీమఱుఁగుననుండి వీరిప్రసంగమును వినుచుండెదను. (అని ప్రక్కకుఁ బోవుచున్నది.)

(అంతయథోచితముగ భుజంగరావును విదూషకుఁడును బ్రవేశింతురు.)

విదూ—ఏమోయి! భుజంగరావు! నీవ్యభిచారముకాదుగాని యూరంతయుఁ ద్రిప్పినదిచాలక యీచెట్లచేమలలోని కీడ్చుకొనివచ్చి నా మచ్చ మాపుచున్నావుగదా!

భుజం—సఖా! అంతయాయాసపడెదవేమి? నేనుమాత్రము నీతోఁ బాటు తిరుగుచుండుటలేదా? నాకు లేనికష్టము నీకెట్లుకలిగినది?

విదూ—చాలఁ జక్కఁగాఁ జెప్పితివి. వలపుకత్తియ నెప్పుడుచూతుమా యని నాతురమునఁ జిక్కములోఁ బెట్టినట్లఁ గొట్టుకొనుచున్న మనసుగలిగిన నీకు దారియు డొంకయు మార్గాయాసమును గనంబడుచున్నవా?

భుజం—మిత్రమా! యీమాటలకేమిగాని, యెంతదూరము తిరిగినను నా ప్రియాంగన కానరాకున్నదేలకో! మనము త్రోవతప్పి యుండలేదుకదా!

విదూ—నేను జూపింతునుగాని నాకేమిచ్చెదవు?

భుజం—హితా! నీకుఁ గనంబడినచో దయచేసి చూపింపుమా.

విదూ—నాకిచ్చెడిదానిఁ బేర్కొనుము. పిమ్మటఁ జూపించెదను.

భుజం—ఏమిన్చెదనా? "నీకు మిత్రవత్సలు"డను బిరుదమిప్పించెదను. చాలునా !

విదూ—అబ్బా! ఎంతపనిని జేసెదవు. అదికాదు. మంచిగారెలు, బూరెలు, క్షీరాన్నములతోఁగూడిన మృష్టభోజన మిప్పించెదవా?

భుజం—ప్రతిదినమును సత్రములలో కుక్కుటంబంటి తిండిగల నీకింకను భోజనముమీద నే యాశయా?

విదూ—స్వకాంతాసంగమసక్తుఁడ వగునీకుఁ బరకీయానురాగాశక్తి యెట్లో నాకుఁ బరభోజనాశక్తియట్లే.

భుజం—(తనలో) ఇతఁడు హృదయమునారసనటువంటి మాటను బ్రయోగించినాఁడే కాని మ్మిప్పు డభిమానపడినఁ లాభము లేదు. (ప్రకాశముగా) ఓయయ్యా! విహారోత్సుకులకేమిగాని యా చెలియను జూపుదునఁటివే చూపుము.

విదూ—అదిగో! యాపువ్వుఁటీరమునఁ గన్నులుమూసికొని పరుండి యున్న పడఁతి యెవ్వతెయో చూడుము.

భుజం—(చూచి) అప్పును దూతికాభావమునఁ వహించిన యీపె చెలిమికత్తె నాతో నెన్నిగురుతులు పచించినదో యవి యన్నియు నీయువతియందుఁ గన్పడుచున్నవి. ఆహా! ఏమియీరూపురంగా క్షీయఁదము.

సీ. అపరంజిప్రతిమంబు నపహాసించెడి మేని
శృంగారమును నేరి కెన్నతరము
బంగారుగిన్నెల పరిహాసించెడు గుబ్బ
గవయందమెన్నఁగా నెవరితరము
పండువెన్నెల నవ్వు వనితాస్మితముఖాబ్జ
భాగ్యమెన్నుటకు నెవ్వారితరము
స్మరచాపముల నేలు తరళాక్షికనుచూపు
తెరఁగెన్నుటనఁగ నెవ్వారికితరము.
తే. గీ. ఎన్నిజన్మములెత్తిన నిట్టిబోటి
తోడ మంతనంబులనాఁడ గూడునో కో—

పూర్వభవపుణ్యఫలమునఁ బొసఁగెఁగాన
జన్మసాఫల్యములభించె సవ్యముగను.

విదూ—హితుఁడా! యీరామామణి నీవంకఁ గన్నైన నెత్తి చూడకమునుపే నీవిట్లు మనఃకల్లోలము నొందుటచూడ నాకు మిక్కిలివింత యగుచున్నది. "ఊరిముందఱకివచ్చినపిమ్మట నుఱుకులు, బరుగులు ననునట్లు నీకిప్పుడు తొందరపాటుగలిగెనా, మనస్థిమితమును గనఁ జాలవా.

భుజం—అట్లు కాదు. ఈవిషయము నీవనుభవసిద్ధముగా నెఱుఁగమి నిట్లనుచున్నావు కాని సుందరవిగ్రహయగు వనితారత్నమును గాంచి నప్పుడు వారి యొక్క—

చ. ఘనకుచయుగ్మముం దలఁకుఁగన్నులుఁ జంచలమైనదృష్టులుం
దనవిలుకానివిండ్లవలెన్భ్రమమంతా కనుబొమ్మలున్ శశాం
కునిసగుమోము చూపరులకుం గడుమోదముగూర్చు వేణియుం
మిసమిసలాడుదేహమును మించులమానసముం హరింపవే?

విదూ—మనస్సును హరించినంతమాత్రమున ననుచితానుచితముల నెన్నక వెంబడి కులకాంతల నంటఁబ్రయత్నించు టెట్టితగవు?

భుజం—ఇందనుచిత మేమున్నది.

ఉ. మోమునఁబుట్టులేనిగవు ముద్దులుగుల్కు మృదూక్తులున్ భళీ
త్కామమునిందు చూపులును ఘల్లుఘల్లుమ్రోగెడునూపురధ్వనల్
కోమలదేహసౌరభముఁ గూడినయీయభిసారికామణీ
స్తోమముఁ గూడఁ గాముకులు చుట్టుచుఁ ద్రిమ్మరు టొప్పదే సఖా.

సుమ—(సీతారత్నమును సమీపించుచుఁదనలో) నాదూతికాకృత్యము చక్కఁగా ఫలించినది. ఇఁక సత్వరముగా చెలికత్తెలను మేల్కొలుపుదునుగాక (లేపుటనభినయించి) సఖీ. మానసూర్యరశ్మికృత ముకుళీభూతనయననీలోత్పలములు ప్రియచంద్రదర్శనానంతరమేని యు వికసింపకున్న వేల లెమ్ము.

సీతా—(లేచి కన్నులునులిమికొనుచు) ఇదేమే ఇంతదనుక నా చెంత

మెలంగుచున్న నాచెలికాడు కన్ను తెరచునప్పటికేమి యయ్యె యున్నాడు.

సువ—కలగంటివి కాఁబోలును.

సీతా—నిజముగా రానేలేదా.

సువ—ఇచ్చటకువచ్చియున్నాడుగాని నీచెత మెలగినాఁడనుట కలయే.

భుజ—వయస్యా! వీరిప్రసంగమువలన నావలెనే యీపెయు మదనావస్థలోనున్నట్లుస్పష్టపడినది యింకయు నేమి చెప్పుకొందురో విందము

విదూ—"పాములజాడపాములది సాములజాడసాములది" నీవింతలో వారి ప్రసంగము నెట్లువింటివి.

భుజం—నిశ్శబ్దముగానుండుము వారిపలుకులను విననిమ్ము.

విదూ—అవును చక్కఁగా జెప్పితివి "గడచిన గండము దండమిడదగు" ననుసామెతవినలేదా.

భుజం—(విసుగుతో) మిత్రమా క్షమించి యూరకుండుమా.

సీతా—వడీ.

సువ—అదిగో యాపూలచెట్టుచాటు ననున్నారు ఇకనీప్రయత్నమున నీవుండుము. నేఁ బోయెదను. (నిష్క్రమించుచున్నది)

సీతా—(తొంగిచూచి సిగ్గుతోఁ దొలగుచున్నది)

భుజం—విదూషకా! చూచితివా నీవుకూడ నుండితివనుట సూచింపుటకై సిగ్గుచే మరుఁగయినది. అహా యీమె యెంతప్రౌఢ.

విదూ—యీపాపకర్మమునకు నేనొడిగట్టుకొననేల? నేనవతలకేగెదను నీప్రయత్నమున నీవుండుము. (నిష్క్రమించుచున్నాడు.)

భుజం—(సమీపించి)

మ॥ అతివా! నీదగుదర్శనార్థమయి మాగారయాసమ్ముఁ జూడకే
నతిసంతోషముతోడవచ్చితిని నీదౌ కౌఁగిటంజేర్చి న
త్కృతిసేయందగు నింకనేఁ బరమార్థభావ చిత్తమ్మునన్
శతపత్రాంబకు బారినుండి దరిజేర్చవిశ్వా బ్రార్థించెదన్.

సీతా—(ముందుకువచ్చి.)

చ॥ ఘనవితనూపులాననమున కీడగఁ జెల్కల తీరుదానికిన్
జతయగుఁ జాతురీకలన చాతురికన్నను మారశాస్త్రపాం
డితియధికంబునంతకుఁ గడింకన యౌవనవిభవంబు దానిచేఁ
బ్రతియభిసారికామణికిఁ బ్రాణవిభుండనఁ జెల్లునీసకీ.

మనమున నెంత తత్తరపాటొందవచ్చునన్నను నోట సమాధానము జెప్పుట
కు సిగ్గగుచున్నది. (సిగ్గుచేఁ దలవంచుకొనుచున్నది.)

భుజం—(తనలో) మిన్నకతలవంచుకొని యూరకున్నదేలకో! ప్రౌ
ఢయైయుండఁబోలు కావుననే నిరుత్తరమే యంగీకారసూచకమని
తెల్పినది. అయిననింకొకసారి యాశిగజూచెదను (ప్రకాశముగా)

మ॥ పలుకే బంగరమా మృగాక్షి! పిలువం బల్కకున్నావు నా
వలనన్నేరము గాంచినావొ నను సభ్యుండుగా నెంచవో
యలుకంబూనితివో చకోరికయి హాస్యప్రాయమున్ జూపవో
చలమంబూనక ప్రేమజూడ మికనా జన్మంబు సాఫల్యమౌ.

మఱియు.

ఉ॥ ఎందఱు పూరుషాగ్రణులు నిందరు సుందరగాత్రవంతులుం
కెందలుగోర్కెవారలఁ దలంచక పెంచకయుండి యట్లు నా
యందుననీకు మోహమది యబ్బుట నాదగు భాగ్యరేఖయే
సుందరి! చెంతఁజేర్పుమిఁక సూనశరాగ్నులఁ గ్రాఁగనీకవే.

సీతా—(తనలో) ఇకనేల మొగమోటమని మోమోటపడుదును. సిగ్గునికివ్య
క్తకరించెదఁ గాక (ప్రకాశముగా)

తే॥ గీ॥ స్వాతివానకు ముత్తెపుచిప్ప యట్లు
నిన్నుఁగోరుచు గాలంబు నెట్టుచున్న
నాకు దర్శనమిచ్చి సంతసముఁగల్గఁ
జేసితివె యింక గొదవేమి వెలితి కాదు.

భుజం—(తనలో) ఇప్పటికిగదా ధన్యుండనయి పడినపాట్లకెల్ల ఫలము
నుగాంచితిని (ప్రకాశముగా)

తే॥ గీ॥ పూర్వజన్మమందుఁ జేసినపుణ్యమునను
నీదుదర్శనభాగ్యంబు నెమ్మిఁగలిగెఁ

గాని నీదయ కలిమిచేఁ గమలశరుని
కేళిసంప్రాప్త మగుఁగాక నీలవేణి॥

రాగము—ఏకతాళము.

(తప్పు క్షమియింపుమయ్య మట్టు)

సీతా—ననుఁ గృపజూడుమయ్య నాయక నీదాననయ్య
వనవిలుకాని కేళిఁ గనఁగ జేసి మనుపుమయ్య॥ నను

భుజం—ఘనముదమయ్యె నేను వనజపత్రనేత్రనాకు
తనరు నీదు యౌవనంబు తద్దయు నాపాలు సేయ॥ ఘన

సీతా—ప్రమదవనమధ్యమందు భాసిలు మందిరమునందు
విమలమణిస్థగితమైన వేదిక నలంకరించి॥ నను

భుజం—ఇందు నిన్ను గూడియున్న మందయానతండ్రి నన్ను
బంధనాలయంబు నెట్టి బాధవెట్ట నెంచునేమొ॥ ఇం

నీవన్ని విషయంబుల నాకుఁ దోడ్పడియుందునని వాగ్దత్తము సేయుము. నిక్కముగా నిన్నే కూడియుండెదను.

సీతా—(తనలో) నేను తనమాట జవదాటుదునేమోయని సందేహించుచున్నాఁడు కాబోలును. (ప్రకాశముగా)

తే॥ గీ॥ మనమునందు ననిను దైవమనుచుఁ దలఁచి
జీవితాంతముదనుక నీచెంత మెలఁగు
చుండుదాన నను డి విభవోన్నతగతి
నన్నుఁ గైకొమ్ము నీకు ఘనమ్ముగలుగు॥
(అని చేతిలోఁ జయి వేయుచున్నది.)

భుజం—(తనలో) అన్నా! యీలతాతన్వి చేతఁ జేయిడి నన్ను స్పృశించినంతమాత్రముననే విరహజ్వరమునఁ గ్రాగుచున్న నాశరీరము సమశీతలభావము వహించినదికదా! (ప్రకాశముగా)

తే॥ గీ॥ ఎట్టికష్టములలిగిన నిందువదన
సుఖములై శోఁచునిటుఁ గూడుచోనవన్ని

పాలెగానికి వ్యవసాయ ఫలముగన్న
దుస్సుకష్టంబు మదిలోనఁ దోఁచునట్లు॥

(అనిసీతారత్నము పైనఁజేయిడి) నచ్చెలీ నీప్రమదవన విశేషంబుల
నాకుఁ జూపించెదవు రమ్ము.

మలయమారుతము. ఆటతాళము.

(కాంత కాంత లతాంతములు మట్టు)

సీతా—మల్లెమొల్లలు నల్లుకొని పందిళ్ళుసౌరభమెల్లమదిరం
జిల్లజేయుచునున్నవిమనో వల్లభా యిటు చూడుమీయెడ॥ మ

భుజం—కమలనేత్ర ప్రమదవనశృంగారమింతని చెప్పశక్యమె
యమరవిభునినందనోద్యానమును దీనికిసాటియగునే॥ కమ

సీతా—మంచిగంధపుఁ దరులుమరి చేమంతిమొక్కల బోదెలుగ
మంచివాసనల విరజిమ్ముచు మదికిముదమును నొదవజేసెని॥ మ

భుజం—అతివ! వనమందిరములోపల ననమశర కేళినివసింపఁగ
నతిముదంబునఁ జేరఁబోవుదమాలసింపక రమ్ముపోదము॥ అతి

(ఇద్దఱునిష్క్రమింతురు.)

(అంత యథోచితముగ రమణీసువదనులు ప్రవేశింతురు)

రమ—మన చెలికత్తె కనపించలేదేమే. మదనతాపరహిత మయిన దా యేమి?

సువ—నీచేతిలోనిది గంధపుగిన్నెయేనా?

రమ—అవును.

సువ—ఇంత త్వరగా వచ్చితివేమి.

రమ—ఆ నీకేమి ? ఎగతాళి మాటలు చేసెదవు. అక్కడ ఎంతగం ద్రగోళమయినదో నీకు తెలియునా ?

సువ—ఏమిజరిగినది.

రమ—ఏమిజరిగినదా గుట్టు బయటఁ బడినది.

సువ—ఎవరి గుట్టు.

రమ—మన సీతారత్నము గుట్టే.

సున—ఎట్లు తెలిసినది.

రమ—ఎవరు చెప్పిరోకాని పూసలు గ్రుచ్చినట్లు కథయంతయుఁ దెలిసినది భుజంగరావును బట్టుకొని తగు ప్రాయశ్చిత్తము చేయవలెనని వణిక్పతియు నాతని కొమరుఁడును గూడ ప్రయత్నించుచున్నారు.

సువ—చాలును లెమ్ము. అతఁడు వీరియుట్టివారిని వెన్కపెట్టునా కడు సాహసముగలవాఁడని నీవుమాత్రమెఱుఁగవా ?

రమ—ఎవరికెంత సాహసమున్నను ద్రవ్యము వారికి లోఁబడవలయునుగదా యితఁడేమి చేయఁగలఁడు.

సువ—వలసినచో నితనికొఱకు గావలసినంత ద్రవ్యము వెచ్చించఁగలస్నేహితులితని కనేకులున్నారు.

రమ—సరే మనమింటికిఁ బోదమురమ్ము మనకిందులో సంబంధమున్నట్లు తెలిసినచో మన సంసారములకుఁ జేటుగల్గును.

సువ—అవును. నిజమే పోవుదము.

(నిష్క్రమింతురు)

ఇది శ్రీమత్కాశీనాథుని వీరమల్లయారాధ్య
విరచిత సీతామనోహరనాట
కంబున ద్వితీయాంకము.

శ్రీశుభమస్తు.

సీతామనోహరము

తృతీయాంకము.

(వణిక్పతియు సోముఁడును బ్రవేశించుచున్నారు.)

వణి—కుమార, కులమున కెన్నఁడెఱుఁగనిముప్పు సంభవించినదికదా యీపెద్దమ్మ నాకడుపునఁ జెడబుట్టినది.

సోము—ఏమివైపరీత్యము సంభవించినది ?

వణి—కావలసినదంతియు నయినది. ఇంకేమికావలయును. నాపరువు ప్రతిష్ఠలన్నియు నట్టేట గలసిపోయినవి

తే॥ గీ॥ నీదుపెద్దచెల్లెలు సీత సీతివిడచి
మిండగానిని జతఁజేర్చి మెలఁగుచుండె
ననుచ వింటిని నొసట నాకజభవుఁడు
వ్రాయుగీతను దప్పింప వశమె మనకు॥

సోము—ఎంతనుకొంటిమో యంతయు సంభవించినది. యిప్పుడు చింతించి నంతమాత్రమునఁ బ్రయోజనమేమి.

ఉ॥ నెత్తిన నోరుపెట్టుకొని నీవిటు నే యకుమందుఁ జెప్పినన్
చిత్తమునందుఁ జేర్చకటు సేసినపెడ్లికి వచ్చెఁ దిప్పలీ
వత్తనమందుమన్ గులమువారలలోపల సిగ్గుచే శిరం
బెత్తుట కేనిపిల్పడని హీనతకల్గెఁగదా చిరంబుగన్॥

తగినవరునిఁ జూచి పెండ్లిగావించినచో నిట్టిపాటు రాదుగదా అప్పటి మీమూర్ఖతయే యిప్పుడిట్లు పరిణమించినది. కానిమ్ము.

ఉ॥ మించినదానిఁ గూర్చియిటు మిమ్మనినందున లాభమేమి యీ
వంచనఁ జేసినట్టి మనవైరికి నేగతి బుద్ధిసెప్పగా

నెందితిరో బిరానవచియింపుడు వేగమె వానిని స్నిరో
ధించకయున్నఁ జేటగును దిట్టపుఁ బన్నికఁ బన్ని చెప్పుమా॥

కొండొక నేరము గల్పించి వానిని శిక్షింపజేయకున్న మఱింత గావృద్ధియగును కావున బాగుగా యోచింపుఁడు.

వణి—(తనలో) వీఁడు నాకంటె నెక్కుడు క్రౌర్యమును బూనియున్నాఁడు కాని యాతులువకుఁ దగిన ప్రాయశ్చిత్తము సేయించవలసినదే యిట్లగుఁగాక (ప్రకాశముగా.)

ఉ॥ గతజలసేతుబంధనము కార్యము లేదు నిదానమున్నచో
నితనికిఁ దగ్గశిక్షఁ దించెదు మార్గము జూడవచ్చు దాం
గతనము సేయఁగా మనయగారము సాచ్చినటంచుఁ బన్ని యా
వితమును బంటురౌతులకు వెల్లడిచేయుట యుక్తమి య్యెడన్॥

మఱియు,

తే. గీ. అట్లుచేసిన తత్త్రణమతనిఁ బట్టి
బాధనాలయమందుంచి పరిభవించి
బుద్ధిసెప్పుదు రాపైన మూర్ఖతముని
న్యాయసభలో విమర్శింతు రమలమతులు.

సోమ—తండ్రీ! అది యక్రిమపరిధానువర్తులకు లక్షణముగాని మనయట్టివారలకు గాదు. ఇటు వినుఁడు.

౹॥ అనృతము బన్ని న్యాయమును నావల బెట్టి వృథాగ వ్యాజ్యమున్
జొనిపినమాత్రి నేగతని సూనృతవాక్యవిహీనమైన ప
ట్లను జయమొందఁజాలుదుము లాతిజనంబులు నవ్విపోర యో
డిన నిజమేలదాఁచవలె డెందమునందునఁ జింతసేయుఁడీ॥

ఇంకొక్కటిగూడ నాలోచింపుఁడు.

తే॥ గీ॥ నిజముఁ జెప్పిన వ్యాజ్యంబు నిలుచుమనకు
ననృతమాడిన గెలుపెట్లు లరయఁగలము
"సత్యమేవజయతి" యన్న శాస్త్రవిధిని
దారుమాత్ర మెఱుంగరే హృదులభావ॥

వణి—ఓరి పిచ్చివాఁడా ! ఇటువినుము.

ఉ॥ కూతురునమ్ముకొఁ జేసెనని కొందఱు నాడసిగ్గరు లేకయీగతిన్
సీ ! తలకొట్టి చెప్పుదురు జెప్పిన నేగతి వారునమ్మఁగాఁ
జాతురు పిన్నపెద్దలు ననూయతనూపరా ! పెక్కులేల ? నా
జాతకమిట్టులుండఁగ విచారణచేసిన లాభమేమిరో॥

అదియునుగాక,

తే॥ గీ॥ పూర్వకృతపాప మీరీతి గర్వభంగ
మును బొనర్చుచునుండఁగ మనమునందు
జింతనొందుటచేత నావంతయేని
విడిచిపోవునె ఫలితంబు గుడువకుండ॥

సోమ—(తనలో) పట్టుదలనువిడిచి వైరాగ్యములోనికి దిరుగుచున్నాఁడు. ఇప్పట్టునఁ గొంత ప్రోత్సాహ మొనరింపవలయును. (ప్రకాశముగా)

తే॥ గీ॥ మీకు మీరొనఁగూడిన మేటికలిమి
తగునుపాయముచేత నాతనిని వంచ
నమ్మసేయకయున్న ఫలమ్ము నమ్మ
పాపులకు శిక్ష లేకెట్లు వచ్చుబుద్ధి॥

కావున మీరీవిషయమునఁ దగుప్రయత్నముసేయుటయే యుక్తమని నాయభిప్రాయము. పిమ్మట మీయిష్టము.

వణి—(తనలో) వీఁడు చెప్పినదంతయు యథార్థమే. „తోటకూరనాఁడే చెప్పకపోతివేమిరా” యన్నట్లు ప్రథమముననే యీదుర్నయమును నడఁచివేయవలయును. (ప్రకాశముగా)

తే॥ గీ॥ అయినఁగానిమ్ము వాని దురాగతమ్ము
నకుఁ దగినశిక్ష వేయింప న్యాయసభకుఁ
బోయివచ్చెద ననిఁబూని ముందునీవు
నాదురాత్ముని బోకుండ నాపుమిచట॥

సోమ—చిత్తము. అతని నవలీలగా నొనరించెదను.

తే॥ గీ॥ పూర్వుఁడౌటను జేరి యామార్గకాంత
మనము నెనఁగొట్టి యాపెట్టె మంతనమ్ము
లాడుచున్నట్టి కలుఁబట్టి యతని హస్త
ములను బెడఁగట్టియుంచెద బోయితండ్రి॥

తండ్రిగారు ! ఇంకొకమాట,

చ॥ ధనమొకయింత హెచ్చయినఁ దప్పక వ్యాజ్యము గెల్చునట్లుగాఁ
బనిఁగొను న్యాయవాదిని వివాదము సేయఁగ నిర్ణయించి, దీ
నినిఁ దనస్వాంతకార్యముగ నెమ్మిఁ దలంచు మటంచు వేడి గొ
బ్బునఁ బురరక్షకాధిపుని ముందిటకుం గొనిరమ్ము వేగమే॥

వణి — అది అంతయు నేనెఱుఁగుదును లెమ్ము నీవుమాత్రము వానినిఁ బోకుండ నదిరించియుంచుము. పదిడబ్బులు పోయినను బురరక్షకస్థానాధిపతినిఁ దీసికొనివచ్చి యితఁ గొట్టులోఁ బడవేయించెదను. త్వరగా బొమ్ము.

సోమి — చిత్తము. (ఇరువురును నిష్క్రమింతురు.)

(అంత యథోచితముగ సీతారత్నమును భుజంగరావును ప్రవేశింతురు)

భుజం — మనోనాయకీ! నేఁడు మనము వినిన విచారకరమగు వార్తావలన నామనము కలతనొందుచున్నది. అనతికాలవ్యాపితమైన మన మోహలతానికుంజమును ఛేదించుటకు నీతండ్రి యుసూయాలవిత్రపాణియై బయలుదేరినాఁడు కదా! మనము పరస్పరవియోగమున బ్రతుకఁగలమా ?

సీతా — మీకీవెఱ్ఱి యేటికి ? మనమోహబంధము పరప్రయత్నమున నేర్పడినదా, పరప్రయత్నముచే విడఁగొట్టఁబడుటకు ఎవరెట్లువిఘ్నము సేయఁదలచినను జీవితాంతమునను మనచెలిమి వీడిపోవదని యే నాయభిప్రాయము.

భుజం — అంత స్నేహమెక్కుడుగానున్న దానికిఁదోడుగా నేకస్థలనివాసాహర్తయున్నచో మనస్థిమితముండునుగాని లేకున్న నీయనురాగము నిష్ఫలమేకదా !

సీతా—మనము ముందుగనే భయపడనేల ?

తే॥ గీ॥ జరుగనున్నది యెట్లైన జరుగుగాని
చింతనొందిన దీనికే సిలుగులెపుడు
కష్టసుఖములు కావడికడవలన్న
సామ్యమును మున్న వినలేదె సన్నుతాంగ॥

తే॥ గీ॥ మిన్నువిరిగి పైఁబడనున్నఁ గన్నతల్లి
దండ్రులెన్నెన్ని విధముల దలఁకి నన్ను
శిక్షఁ జేసినఁగాని నీచెలిమి విడువఁ
గట్టిగా నమ్ము మిది మనఃకమలమందు॥

భుజం—(తనలో) ఏమి యీమెసాహసము. మనోనిశ్చయమన్న నిట్లుండవలయు. ఇంతధైర్యము పురుషుఁడనైన నాకుఁగూడ లేదు. స్త్రీజనులే సాహసకృత్యములందుఁ బ్రథమగణ్యులు. (ప్రకాశముగా) ప్రాణేశ్వరీ !

మ॥ పరితాపంబిసుమంతయేనియు మనఃపద్మంబునం లేదు సుం
దరి నీపల్కుల మాధురీమహిమచేఁ గ్రమ్మాయమైపోయె, నీ
కొఱకై ప్రాణములైనఁ బాసెదను నాకుం గార్యమా సన్నమా
లతినిన్ సాయము సేయఁగావలెసుమీ దైన్యంబు రాకుండఁగన్

మఱియు,

తే॥ గీ॥ ఎట్టిపన్నికపన్ననో యేమొ నన్ను
వంచనమ్మును సేయఁగ వనిత నీదు
తండ్రి, దానికి దగిన పద్ధతిఁ బన్ను
కొనఁగ వలయు కావున బోవ ననుమతిమ్ము॥

సీతా—(తిరిగిచూచి) నాథా! నాచెలికత్తెయగు సుందన యిటువచ్చుచున్నది. ఆమెవలన మనము కొన్నివిశేషములను దెలిసికొనవచ్చును.

సుం—(ప్రవేశించి తనలో) అకటా! వీరిరువురును వేటకాని కెదురయ్యెడు హరిణియుగ్మమువలె నిచ్చటనేయున్నారే! పిలిచిచెప్పెదనుగాక!

(ప్రకాశముగా) చెలీ! యొకసారియిటురమ్మా

సీతా—(సమీపించి) విశేషము లేమేనిఁ జెప్పెదవా?

సువ—చెప్పెదనురమ్మా (చెవిలోఁ జెప్పుటనభినయించుచున్నది)

సీతా—అటులనా? నేనిప్పుడేవచ్చెదను నీవు ముందుగా బొమ్మా.

సువ—మంచిది. (నిష్క్రమించుచున్నది.)

భుజం—(సీతారత్నము దగ్గరకువచ్చి) ప్రేయసీ! నీచెలిమికత్తెయేమని చెప్పినది. మనమనుకొన్న దానికేమైన భిన్నమున్నదా?

సీతా—ఏమియు భిన్నములేదు. మీతోఁ గలహించుటకై నాసోదరుఁడు వచ్చుచున్నాఁడట. నీవెంతమాత్రమును భయపడవలదు. నీపైనఁ దెచ్చెడు వ్యాజ్యమునకయ్యెడు ధనమంతయు నేనిచ్చెదను. ఇట్టి సమయమున మనమిరువురము నొకచోట నేయుండుట కర్జంబు గాదు. నేను బోయివచ్చెదను. (నిష్క్రమించుచున్నది).

భుజం—తుదకు నాకు గళబద్ధయోగము సంభవించినది. ఇఁకేమి సేయుదును.

సీ॥ మగువవాదు సమాగమంబుగోరినమాత్ర
మదివిచారణలేక మరులుకొంటి
మరులుకొంటినెచూడు మగనాలిగృహమందు
నడుగుపెట్టితి సంశయంబులేక
నడుగుపెట్టిన నేమి యపుడెక్రమ్మరిపోక
మంతనంబునను౯టి నింతదనుక
నుంటినేచూడుమీ యింటిలోకులగూఢ
వృత్తినయ్యెడ వారి కెట్లుతెలిసె
తే॥ గీ॥ తెలిసెననుమాట వినినంతఁ దెలివిగలిగి
గోడదాటక నెచ్చెలితోడమాట
లాడి యాలస్యమును జేసి హానితెచ్చు
కొంటి మేలౌనె వ్యభిచారకులకు నేఁడు॥

ఇట్టిపంటలచేత నేకదా భిన్నాభిప్రాయులై జనులలో కొందఱు పరస్పర కలహాసక్తులగుచున్నారు.

చ॥ కులటలఁగూడునప్పుడె పరలోకముగల్గదు నోఁడొకండ్రకున్
కులవనితామణిన్ గలియఁగోరినయప్పుడు దానితల్లిదం
డ్రులు సహింతురే! మదివిరోధము బూనక మూఢవృత్తి నీ
వలఁదగులో దినాఁడ! బొరపాటుగు జేసికృశింపనేటికిన్॥

దూరాలోచన లేక బహుజనదూష్యంబగు నీయకృత్యంబును బుద్ధిపూర్వకంబుగా నొనరించి పైనిపుడు చింతించుట గతజలసేతుబంధనము కాదా! ఇప్పుడు తప్పించుకొనఁబోవు మార్గమాలోచింపవలయును.

తే॥ గీ॥ మొదట యోజించి మెలఁగుట ముఖ్యమందు
మించిపోయినతరువాతఁ గించపడక
తప్పుకొనుమార్గమును జూచుకొప్పనదియు
వీలుగాకున్న నెదిరించి వెడలవలయు॥

(తెరలో)

(చ॥ పరువుప్రతిష్ఠలన్ విడిచి ప్రల్లదుఁడై గృహమందుఁ జొచ్చి కా
వరమున దుష్టకార్యమని భావమునన్ గణియింపకుండఁ ద
స్కరునివిధంబునన్ బలుతె జవ్వనిమానసమున్ హరించి నే
డరవఁగ లేక చిక్కె నధమాధమునిన్ బలియిత్తు భూమికిన్॥)

(ఆలకించి) క్రోధావేశుఁడై సోమయ్య యిటు వచ్చుచున్నాఁడు. అక్కటా! అనుకొనినంతయు జరిగినది. ఇప్పుడేమి సేతును? ఏమని చేయుటకును మనోజనము తగ్గిపోవుచున్నది. దోషకృత్యమొనరించినవారికి మనస్థైర్యమెట్లు మెక్కడనుండివచ్చును? (యోజించి) ఇతడు తిరిగివెళ్లువఱకు నిందే యెచ్చటనైన దాగియుండెదను. (చాటున నిలుచును.)

సోమ—(ప్రవేశించి కోపముతో)

చ॥ పరువుప్రతిష్ఠలన్ విడిచి ప్రల్లదుఁడై గృహమందుఁ జొచ్చి కా
వరమున దుష్టకార్యమని భావమునన్ గణియింపకుండఁ ద

స్వకునివిధంబునన్ జితుఁడ జవ్వనికూనసపున్ హరించి నే
డరమరలేక చిక్కనధమాధమునిన్ బలియిత్తుభూమికిన్॥

(అటునిటుచూచి) ఏఁడీ! యెచ్చటను గనఁబడకున్నాఁడేమి? చేసిన తప్పు మనసున కెక్కినది కాఁబోలును.

తే॥ గీ॥ చిరతరాభ్యాసమునను నీవరుగుచుండు
వారవనితల గృహములు వచ్చియుంటి
వేమొ నిప్పాట్లఁజూపితు నిపుడు రమ్ము
దాగియుండిన నీచావు తప్పఁబోదు॥

(కోపముతో) ఓరీ! పాపవిచారా! నయవిదూరా! ఏమూలనక్కియుంటివో బయల్పడకున్నావేమిరా?

తే॥ గీ॥ దరియఁ జెన్నుచు కానక తల్లడిల్లి
ప్రాణభీతిని గుండెచెఁ బరువువిడిచి
కంటఁబడకుండఁగా దాగియుంటివేమొ
శూరగుణధాము జితసోము సోముజూచి॥

ఉ॥ ఇయ్యెడఁ గాదు ఘోరవసి కేగిభయంబున డాగియుండినన్
న్యాయ్యము వీడినట్టి మనుజాధమునిన్ బరిమార్చకుండ నా
దయ్యము వృద్ధిఁబొందునె తప్పదు దైవము లేకమేమొ సా
హాయ్యము సేయవచ్చెడు భటాళియొ యిన్న వధింపకుండుమే॥

తక్కినవారిమాట లిప్పుడేటికి? ముందుగ నేనిపుడ వచ్చియుంటినికదా? ఆ నుర్స్కార శిఖామణి యీదివ్యభవనంబున నేమూలను డాగియున్నాఁడో చూచెదనుగాక. ఇంతలోఁ దండ్రిగారుకూడ వత్తురు (అని నలుదెసలను వెదకుచు లోనికిఁ బోవుచున్నాఁడు)

భుజం—(ప్రవేశించి) వీనిమాటలనుబట్టిచూడఁగా నిది సామాన్యముగాఁ బరిసిపోయెడునట్లు కనుపించుటలేదు. నేను భయపడినట్లు వీరు కనుఁగొనినచో నన్ను మరింత ధిక్కరింపఁజూచెదరు కావున నిర్భయముగా నుండవలయును.

సోమ—(పరుగెత్తుకొనివచ్చి సిటుసిచేయిఁ బట్టుకొని)

ఉ॥ ఎచ్చటికేగుచుంటివిక యొంగిలిమెక్కెడు కుక్కరీతి నిల్
సొచ్చితివింక నేను వెనజూడక నాదగుతల్లిదండ్రులు
న్మెచ్చునటుల్ పొడింబొడిగ నిన్నిటఁదన్నెద, నామిషంబుకై
మచ్చము గాలమున్ దగులుమాడ్కి నిఁ జేతికిఁజిక్కినావురా॥

భుజం—(తనలో) ఓహో! వీనివదరుబోతుతనము హెచ్చుగానున్నదే కానిమ్ము నేనే యించుక యోర్పు వహించెదను.

సోమ—కానిమ్ము. నీకు కాలముసమీపించుటనుబట్టియే యిట్టిదుర్బుద్ధి యుత్పన్నమైనది.

తే॥ గీ ముద్దరాలిని నెట్టెట్లో మోసగించి
యొద్దఁజేరితివౌర నీయూహకేమి
కాని యాసైంధవాదులౌ కాముకులకుఁ
గలిగినట్టి సౌఖ్యమునీకుఁ గలుగుగాక॥

భుజం—చాలు నిఁక నోరుమూయుము. సిగ్గుచేఁ దలవంచుకొనక తగుననని మాటలాడెదవేల?

సోమ—ఏమీ నోరు మూయవలయునా?

ఉ॥ పుట్టెద, నేల బెట్టెదను మాయిలుసొచ్చిన నిన్నుఁగాలితోఁ
దట్టెదఁ బాపకార్యపువిధంబునకు బూను దురాత్మ నిన్నికన్
గొట్టెద నింక నెచ్చటికిఁ బోయెదవోరి, పరాంగనామణిన్
ముట్టినవాడె చచ్చితివి మూఢకులాధమ కామకొమ్మిఁకన్॥

భుజం—ఊరుకొనినకొలఁది నీకు నోరుహెచ్చుచున్నదిగా! ఓ ప్రేలరీ నీవాచాశూరత్వమును జూచి యిచ్చట భయపడు వారెవరును లేరు. మర్యాదగా విరమింపుము.

సోమ—నీయంతము కనుఁగొననిదే విరమించువాఁడీ సోముడు కాఁడు. టక్కరిమాటలతోఁ దప్పించుకొని పోవలయునని ప్రయత్నించుచుంటివి కాబోలు. నట్టిప్రయత్నములు నాయొద్ద సాగవు.

భుజం—మూఢుఁడవగుటచే నట్లనుకొనుచుంటివి. నేను స్పష్టముగాఁ జెప్పెదను వినుము.

ఉ. నీదగు సోదరీమణికి నెయ్యముసూపెడు బావనైననా
మీఁద ననూనకుంజాపుతుది మేలటరా కదిమందిలోన దా
యాదులు నవ్విపోవ మరణ్యమైనను గుట్టునడంచుకోక నీ
గాదిలి చెల్లి గేలిపడఁగా నిటురట్టొనరింతు వే ఖలా !

సోమ — ఓరివాచాటా ! అంతఃపురజనవిటా !

ఆ. వె. ఆఁడుదానిపోల్కి నంతరంగములోన
నడకుపుట్టుచుండ నడఁచిపెట్టి
పైకిబీరములను బల్కనేటికి మూర్ఖ
నోరుమూయుమింక నుడువు లేల ?

భుజం — అరే ! మూఢాగ్రేసరచక్రవర్తీ !

సీ. అనదయౌజామాత నంగీకరించిన
నీతండ్రిమరలింపఁ జేతకాక
పెండ్లియాడినయట్టి పెండ్లాముసంతోష
పఱుపనిబావతోఁ బల్కలేక
మదనార్తిఁ జేఁజాల మఱిగి వేఁడో కభర్తఁ
జేరిన చెల్లికిఁ జెప్పలేక
కులపుమర్యాదను నిలుపఁజాలని నీదు
చిత్తవృత్తికి బుద్ధిసెప్పలేక

తే. గీ. నిప్పుద్రొక్కిన కోతినాఁ గుప్పిగంతు
లిడుచు నన్ను దూరెదవేల హీనగుణుఁడ
కట్టిపెట్టుము చాలు నీగుట్టుబయట
వేసికొనుచుంటి విదిటెంత వెఱ్ఱితనము.

సోమ — కుటిలహృదయా ! నీనీతికి జాలసంతసించితిని, నీవు చెప్పినదాని
కంటె సిగ్గువిడిచి నీవు మాటలాడుచున్నందుకు నాకుసిగ్గగుచు
న్నది.

చ. చదివితి వేమిసార్థకము సద్గుణముల్గలిగించు విద్య నీ
హృదయమునందుఁ బాఱభయమింత యులేనపు డెన్నఁడేనిఁగాఁ

గుసిరిచి చెప్పఁజాలుదుఁ గోవిదునింబలెఁ జాలుఁజాలు నీ
వదనముఁజూచిన న్నరకబాధ జనించును సుమ్ము దుర్మతీ.

భుజం—ఓరీ! ఆత్మస్తోత్రపరాయణా! కులకలంకా! యింతదనుక నీవెన్నిమాటలాడిన శాంతభావముతో నిన్ను మందలించుచుంటిని వానిని గుర్తెఱుఁగఁజాలక యేమేమో ప్రేలుచుంటివి. ఇదే తుదిగాఁ జెప్పుచున్నాఁడ నాలకింపుము.

తే. గీ. ఒక్క గ్రుద్దుకు నెత్తురు గ్రక్కునట్లు
ముక్కుమీఁదను గ్రుద్దెద మూఢ నోరు
మూసికొనిపొమ్ము ప్రాణముల్ పోవకుండ
బ్రతికియుండినఁ జాలును పరువదేల?

సోము—అన్నను "ఉత్తగొడ్డున కఱపులచే" టను సామెత విన్నదే కదా

తే. గీ. అమ్మవయ్యలు సేసి హారమ్ము గాధ
రింతుమోరక! యే సామంతమిఁకను
నంటుయిల్లొన్నచుం దేటి పగిది యొగి
వేల బిరమ్ము నీరమ్ము పాలు సేతు.

(ఇద్దఱు రాజభటులతో వణిక్పతి ప్రవేశించుచున్నాఁడు)

వణి—(కుమారునితో) నిర్భాగ్యుఁడా! సికె వాక్యన్యాయమేరా? అదుగో! న్యాయమును పరిపాలించు దాతలు వచ్చియున్నారు. అంతయును వారే విచారించుకొందురు. నీవూరకుండుము (వస్తువులను గొన్నిటిని భుజంగరావుమీఁద రహస్యముగాఁ బడవైచి భటులతో) అయ్యా! అంతయు మీరే చూచుచుంటిరిగదా! నాకుమారితె యంతఃపురమున నిద్రించుచుండఁగా గృహంబుసొచ్చి నగలను దొంగిలించి పైఁగా నాకుఱ్ఱవానితో నెట్లు పోట్లాడుచున్నాఁడో తమరే విచారింపుఁడు.

భటు—(భుజంగరావు చేయిఁబట్టుకొని) రక్షకభటస్థానమునకు రమ్ము (అనిలాగికొని పోవుచున్నారు) (నిష్క్రమింతురు.)

సోము—తండ్రీ! ఈభటులకేను మున నాశపెట్టితివా?

వణి — ఈవ్యాజ్యమును మనపక్షము గెలిపించినచో నూటపదియారులు
బహుమతి యిత్తునని వాగ్దత్తము చేసి సగము రూకలు ముందిచ్చితిని
సోమ — అంతటితో నొప్పుకొనిరా?
వణి — వారికింకను నాశయున్నది కాని కార్యాంతమున మఱొకమా
టకూడ చెప్పి సంతోషపెట్టెదనంటిని.
సోమ — వాగ్ధాటికల న్యాయవాది నేర్పఱచితిరా?
వణి — ఏర్పఱచితిని, మనభోజనానంతరము పోయి న్యాయవాదితో
మాటలాడి రావలయును పోదము రమ్ము. (నిష్క్రమింతురు)

(బంధనాలయమున బద్ధుడద్వితీయరక్షకభటావృతుడై భుజంగ
రావు ప్రవేశించుచున్నాఁడు)

భుజం — (జనాంతికముగా)

సీ. పదిమందిహితులతోఁ బాటునుండెడి నేను
నేరస్థులను గూడి నెగడవలసె
నుద్యోగమును జేసి యూరిపెద్దలతోడఁ
దిరుగునాకీ వ్రాత దెచ్చెఁ జూడు
ప్రాసాదములమీదఁ బాడుచుండెడి నేను
బంధనాలయమందుఁ గుందవలసె
మిష్టాన్నములఁ దించు నెలమినుండెడి నేను
మితభోజనము చేసి మెలగవలసె.

తే. గీ. సకలకాలంబు విపరీతమైనయపుడు
రాజు బంటుచు బంటు లేరాజులౌట
కలుగు మనయత్నములచేతఁ గాదు బ్రహ్మ
వ్రాలు దప్పించుకొనుట యెవ్వారివశము.

కేవలము విధి ప్రేరితమని మాత్రమెట్లు నిశ్చయింపఁగలము విధి
వ్రాలు కూడఁ దొలిజన్మమునందొనరించిన కర్మము ననుసరించియుం
డును అట్లు కాకున్న యెడల.

సీ. ఏనెఱయాకాంత యేకాంతము నన్నుఁ
దనిసెజ్జఁ జేర్పఁగాఁ దలఁచుచుండ
తలఁచెనో యీమాటఁ దన చెలికత్తెతో
సిగ్గేది వెంటనే చెప్పుచుండ
చెప్పెఁబో చెలియుంచుఁ జెప్పినంత నయామె
తన స్నేహితకు వన్ను దార్చుచుండ
తార్చెబో యంతమాత్రన నేను నానఖ
గృహమందుఁ జేరి రా గిల్లుచుండ.
తే. గీ. రాక యుండిన నేమాయె రమణితోడ
నెప్పుడప్పుడు కలియక యెప్పుడటుఁ
గాలమును బుచ్చనేల నా కర్మవశము
చేతఁగాకున్న నీలాటి సేగియున్న.

ఒక్కసారి నా మనోహారిణి యిచ్చటికి వచ్చి నాతో ముచ్చటించెదనని యామెచే ద్రవ్యసహాయమును బొందిన రాజభటునితో నాకు రాత్రికడ గబురంపియున్నది కదా! ఆమెతో మాటలాడిన నాయనో వ్యథయంతయుఁ దీరుటయే కాక ముందీవ్యాజ్యమును గూర్చి జరుపవలసిన విషయములు గూడ దెలియఁగలవు.

ఉ. ముద్దులగుమ్మతో ననుఁగు ముచ్చటలాడిన దానమారెడన్
సుద్దులు వల్కఁగా నెవ్వథ సుంతయునుండక సౌఖ్యమబ్బెడున్
ముద్దుఁగొనంగఁ గష్టములఁ బోవను గాఁగిటఁ జేర్చినన్ మహా
పద్దశవీడిపోయెడి సెబాసిఁకఁ జింతలనేలయియ్యెడన్.

(తిరిగిచూచి) గల్లుగల్లుమను నందెలచప్పుడు వినవచ్చుచున్నది తప్పక నాయారవప్రాణము వచ్చుచుండవలయు (తొంగిచూచి) నిజమే ఆమెయే వచ్చుచున్నది.

సీతా—(ప్రవేశించి విచారముతో)

తే. గీ. భర్మమందిరమందు నావక్కమీఁద
నన్ను మదనకేళిఁదేల్చి యున్నవిభుని

బంధనాలయమునఁ జూడవలసెనేమొ
కటకటా ! విధిదాటఁగాఁ గలరెజనులు.

ఇచ్చటికివచ్చి పాశ్రేశుని యవస్థను గన్నులారాఁ జూచినపిమ్మట నంతకుముందున్న మనోధీరతపోయివిచారమగ్నమగుచున్నది నన్ను గూర్చిక దా యీసుకుమారున కిట్టికష్టముసంభవించినది మించినదానికేమిచేయఁగలను. నాయిష్టదేవతయగు నాహైమవతినిఁ బ్రార్థించెదనుగాక.

సీ. హేమదుర్గానాదు కామసుందరుదప్పు
బాఱఁదోలిననీకుఁ జేరలిత్తు
గిరిరాజతనయ నావరునికష్టముగట్టు
నెక్కించుమా నీకు మొక్కులిడుదు
కౌమారి నాప్రాణకాంతు నాపత్సరము
దప్పుడాటఁజేసిన రవికెలిత్తు
గౌరినాదయితునికలతఁ దీర్చుము నీకుఁ
బాడికుంకుమను దెచ్చి పూజసేతు !

తే. గీ. అంబనాహృత్కాంతకానికి నడకుబాపు
మఖిలఫలములు దెచ్చి నీకర్పణంబు
సేతునాతుసంతోషంబు సేయుమంబ
సకలగుణపుష్పరోలంబ శైలజాంబ.

ప్రథ—ఓయి ! కడచినరాత్రిమనకుఁ దెల్పినప్రకారము సీతమ్మగారు వచ్చియున్నారు మనము కొంచెమావలికిఁ బోవుదము రమ్ము.

ద్వితీ—అవునురా మనకు జాలసబ్బుకూడ నిచ్చియున్నది. అటులనే బోవుదము. (నిష్క్రమింతురు.)

సీతా—(భుజంగరావును సమీపించి విచారముతో) .

మలయమారుతరాగము—ఆటతాళము.

(సంభాషణము)

అకట నీకీవికటపుగుస్థితి! నమరఁజేసెనుగ మలగర్భుఁడు

విశలమగునీహృదయమందున వెరపుఁగాంచకు మెడలుగట్టము॥

భుజం — చెలియనీముఖచంద్రబింబము తొలఁగఁజేసెను నాదుకష్టము
లలితమగునీమాటలనువిన గ్లానిలేశము లేకపోయెను॥ చెలి॥

సీతా — నాథనీశోకన్యాయ్యవాదిని నమరగూర్చితిధనమునిచ్చితి
నాథనంబును గొంచునాతెఁకు నాకు వాగ్దానంబొసంగెను॥ నాథ॥

భుజం — ఏమివాగ్దానమును నాకొసంగెనో యది తెల్పవేసఖి
నామనోహారిన్యాయ్యవిమతః మదేమియగునని కబురుపంపెనె॥ ఏ॥

సీతా — కల్లలాడఁగనుఁ బన్నియుండిన కారణంబున మనముగెల్తుము
ఎల్లిజరుగు విచారణంబునఁ దెల్లమౌనని చెప్పిపంపెను॥ క॥

భుజం — సాక్షులెవ్వరటంచునడిగిన సకియయేమని తెలిపియుంటివి
కక్షిదారులపన్నుగడ వ్యక్తంబుగాదని నేనెఱుంగుదు॥ సా॥

సీతా — నేనొకర్తుకు జెంకలోకిద్దఱు నిజము సెప్పుట కొప్పుకొంటిమి
కానితండ్రికి నెడముకాఁగల కాలమిప్పటి కరుగుదెంచెను॥ నే॥

భుజం — లోకనిందకుఁ బాత్రురాలవు కాకయుండుము నామకర్మము
నాకుఁదప్పదు గాననేనది న్యాయ్యవిధినను భవమునొందెద॥ లో॥

సీతా — లోకనిందకుఁ బ్రాణహానియు లోనుగాఁగల వానినెన్నఁడు
సాకుఁగొనుచు మనోహరాంగునిఁ జాలకష్టము పాలుసేతునె॥ లో॥

భుజం — స్నేహలక్షణమన్ననిదియె చెలియ నేటికిఁ దెలిసికొంటిని
రాహుముక్తశశాంకవదన పరామృశించితి వెంతయుహర్షము॥ స్నే॥

సీతా — (తిరిగిచూచి) నాయకా! ఎవ్వరోయొక రాజస్థానాధికారియిటువచ్చుచున్నట్లున్నది. నేనిచ్చటనుండుటంత యుచితముకాదు. నేను పోయివత్తునా?

భుజం — అట్లను నిజమే నీవిఁకఁబొమ్ము. వీలయినప్పుడెల్ల నీముఖదర్శన భాగ్యము నాపై వెదజల్లుచుండుము.

సీతా — చిత్తము మళ్లు యొనరింతును. (నిష్క్రమించుచున్నది).

భుజం — (జనాంతికముగా)

ఉ॥ వచ్చినవాఁడు వచ్చి నిఁక బంకజనేత్రను బాయకుండునా
కచ్చపలాక్షి యెంతయు సహాయము సేయుమనంచుఁ జెప్పెనే
నిచ్చటఁ గుందనేల యిదియెట్లుచు గల్పితనేరమాటచేఁ
జెచ్చెరఁ గొట్టివేయుమరు చేడెనుగూర్చెదఁ జింతఁబడెదర॥
భ్రాంతియే కాని భావికాలము నెవరు నిర్ణయింపఁగలరు ?
తే॥ గీ॥ ఎట్టి కాలంబునకు నెద్ది యే విధాన
జరుగవలెనో యది సతంబు జరుగుఁ గాని
మనుజు లనుకొన్నయటులు లేదియును నొప్పు
డేనిఁ గాంజాల దవని నొందేనిఁ గాని॥

ప్రధా—(ప్రవేశించి) భుజంగరావుగారూ మీ వ్యాజ్య విచారణదినము నేఁడే. తమరిని "న్యాయస్థానమునకుఁ గొనిరా" మ్మని ప్రభువుగారి యుత్తరువైనది. (తాళముతీయుట నభినయించి యతనిని భటుఁడు వెంటఁగొని పోవుచున్నాఁడు.) (నిష్క్రమింతురు).

—గద్య—

ఇది శ్రీమత్కాశీనాథుని వీరమల్లయారాధ్య
విరచిత సీతామనోహరనాట
కంబున దృతీయాంకము.

శ్రీశుభమస్తు.

అవిఘ్నమస్తు.

సీతాపనోహారము

చతుర్థాంకము.

న్యాయస్థానము.

(రాజును, డంబాచారి ఉత్తమరావను న్యాయవాదులు ప్రవేశించుచున్నారు.)

రాజు—సేవకా! వణిక్పతిని భుజంగరావును పిలువుము.

సేవ—చిత్తము. (మూడు సార్లు పిలుచును.)

వణి—(ప్రవేశించి) దణ్ణములండి.

రాజు—ప్రమాణము చేయించవోయ్.

సేవ—దేవుని యెదుట ప్రమాణముచేసి అంతయు నిజము చెప్పెదను. అబద్ధమేమియును జెప్పను. (అని వణిక్పతిచే ననిపించును.)

రాజు—నీపేరేమి?

వణి—అయ్యా వణిక్పతండి.

రాజు—నీతండ్రి పేరేమి?

వణి—పేరిశెట్టి.

రాజు—నీవ్యాజ్యమేమిటి?

వణి—అయ్యా! యీ శుద్ధ బుధవారమునాడు రాత్రి 12 గంటల వేళ భుజంగరావు నాగృహములో దొంగతనమునకై ప్రవేశించి మేమందరమును గాఢముగా నిద్రించుచుండఁగా పూర్ణాభరణ భూషితయైన నాకుమార్తెయగు సీతారత్నము మెడలోని బంగరు కంటెమును గాసులపేరు సంగ్రహించుకొని పారిపోవుచుండఁగా మాకుల్లది మెలుకువగాంచి కేకలు పెట్టినది. అప్పుడు నాకుమారుఁ

డగు సోమయ్య నిద్రలోఁ దుల్లిపడి లేచి వానిని బట్టుకొనెను. నేను రక్షకభటాలయమునకేగి యచ్చటి యధిపతితోఁ జెప్పితిని. వారిద్దరుభటులను నావెంటబంపినపుడా భటులు నాగృహమందు నాకుమారునితో వివదించుచున్న భుజంగరావును బట్టుకొని యత నియొద్దనున్న నగలతోఁ దమవెంటఁ గొనిపోయి కొట్టులోనుంచిరి. న్యాయప్రభువులరగు తమరు విమర్శించి దోషియగు భుజంగరావు నుశిక్షించి నాసొత్తును నాకిప్పించఁగోరెదను.

ఉత్త—భుజంగరావు మీ యింటిలోఁ బ్రవేశించునప్పుడు చూచి యుంటివా ?

వ.శె—లేదు.

ఉ—నగలను నీకుమార్తె మెడలోనుండి తీసుకొనుచుండఁగా నామె కాని నీవు కాని మఱియెవ్వరుకాని చూచి యుండిరా.

వణి—నేను చూడలేదు నాకుమార్తె చూచి కేకలువెట్టినది.

రాజు—నీకు సాక్షులెవరు ?

వణి—సీతారత్నము, సోమయ్య, రంగిసెట్టి.

రాజు—సేవకా ! సీతారత్నమును పిలువుము.

సేవ—(ముమ్మారు కేకలిడి సీతారత్నమును పిలిచి వెంట గొనివచ్చి ప్రమాణముచేయించును.)

రాజు—నీపేరేమి ?

సీతా—సీతారత్నము.

రాజు—నీభర్తపేరేమి ?

సీతా—భుజం, రామస్వామి.

రాజు—భుజం రామస్వామియా ?

సీతా—కాదు రామస్వామి.

రాజు—అటులనా ? సరే మంచిది. నీవు భుజంగరావునెఱుగుదువా ?

సీతా—ఎఱుగుదును.

రాజు—అతఁడు మీయింటికిఁ దొంగతనముకొరకై ప్రవేశించినాఁడా ?

సీతా—లేదు.

రాజు—నీమెడనుండి నగలు తీసుకొనుచుండఁగాఁ గేకలు బెట్టితివా ?

సీతా—లేదు.

డంబా—నీవివాహ సమయమందు నీకేమేమి నగలు పెట్టినారు ?

సీతా—కంఠి, కాసులు, వడ్డాణము, పోచీలు, కాళ్ళజతలు, చేతిజతలు, నిచ్చినారు. మఱికొంత రొక్కమిచ్చినారు.

డంబా—అవియన్నియు నిప్పుడు నీకడనున్నవా ?

సీతా—కంఠి, కాసులు, రొక్కము నాయొద్ద లేవు.

డంబా—ఏమయినవి ?

సీతా—రొక్కము నాకియ్య లేదు కంఠి, కాసులు మాతండ్రిగారుతీసుకున్నారు.

డంబా—ఎప్పుడు.

సీతా—వారముదినములయినది.

డంబా—భుజంగరావు దొంగతనము చేసినాడని చెప్పుటకు భయమగుచున్నదా ?

సీతా—భయమేయగుచున్నది.

డంబా—(కూర్చుండును)

రాజు—ఏమయ్యా ! ఉత్తమరావుగారు నేరస్థునిపక్షమున మీరేమైన నడుగుదురా ?

ఉత్త—చిత్తము. (సాక్షితో) మీనాయనగారు నీకంఠియు, గాసుల నెందుకుఁ దీసికొనిరి ?

సీతా—నాకుఁ దెలియదు.

ఉ—భుజంగరావు దొంగతనముచేయ వచ్చినాఁడనుటకు భయమగుచున్నదంటివే అదేల ?

సీతా—అనృతమగుటవలన.

ఉ—నీవు రామస్వామిని వివాహమాడుట కంగీకరించితివా ?

సీతా—లేదు.

ఉ—అట్టిచో వివాహమెట్లయినది ?
సీతా—నాతండ్రిగారు బలవంతముగఁ జేసినారు.
ఉ—నీతల్లియు సోదరుఁడు నొప్పుకొనిరా ?
సీతా—లేదు.
ఉ—చాలు నింకఁబొమ్ము.
రాజు—సేనకా ! సోమయ్యనుపిలిచి ప్రమాణము సేయించుము,
సేన—చిత్తము (ముమ్మారుపిలిచి సోమయ్యచేఁ బ్రమాణముసేయించును.)
రాజు—నీపేరేమి ?
సోమ—సోమయ్య.
రాజు—నీతండ్రియెవరు ?
సోమ—వణిక్పతి.
రాజు—నీవయస్సెంత ?
సోమ—25 ఏండ్లు.
రాజు—డంబాచారిగారు ! అడగండి ?
డంబా—భుజంగరావు నెఱుఁగుదువా ?
సోమ—ఎఱుగుదును.
డంబా—నీతండ్రి యితనిపైఁదెచ్చిన వ్యాజ్యమునుగూర్చి నీకేమి తెలియును.
సోమ—ఇతఁడు ౫ బుధవారమునాడు రాత్రివేళ మాయింటిలోఁ జొరబడి నాచెలియలి మెడలోని కంఠియుఁ గాసులపేరును దీసుకొని పోవుచుండఁగా నేను పట్టుకొని మాతండ్రిని పిలిచితిని. ఆయన రాజభటులను పిలుచుకొనివచ్చి వారికి భుజంగరావు నొప్పగించి యీ వ్యాజ్యము తెచ్చినాడు.
డంబా—(కూర్చుండును)
రాజు—ఉత్తమరావుగారు కానియ్యండి.
ఉ—నగలను నీచెల్లెలిమెడలోనుండి తీసికొనుచుండగా నీవుచూచితివా

సోమ—లేదు. తీసికొని పాఱిపోవుచుండగాఁ జూచితిని.

ఉ—నీకును భుజంగరావుఁకును క్రోధమున్నదా ?

సోమ—ఉన్నది.

ఉ—ఎందువలన ?

సోమ—ఊరకయే.

ఉ—ఎవరెవరికి ?

సోమ—నాకును నాతలిదండ్రులకును వతని యెడల విరోధమే.

ఉ—నీ చెలియలిని రామస్వామికిచ్చుటకు నీవిష్టపడియుంటివా ?

సోమ—లేను.

ఉ—అతనినిఁ జేసికొనుటకామె యిష్టపడినదా ?

సోమ—లేదు.

ఉ—చాలు నిఁక బొమ్ము.

రాజు—సేవకా ! రంగిసెట్టినిఁబిలిచి ప్రమాణముసేయింపుము.

సేవ—చిత్తము. (అట్లు సేయును)

రాజు—నీపేరేమి ?

రంగి—నాపేరు రంగిసెట్టి.

రాజు—నీతండ్రిపేరేమి ?

రంగి—అబద్ధాలు.

రాజు—నీకెన్నియేండ్లు.

రంగి—నలుబది సంవత్సరములు.

రాజు—డంబాచారిగారు ! ప్రశ్నింపుఁడు.

డంబా—నేరస్థుని యెఱుఁగుదువా ?

రంగి—ఎఱుగుదును.

డంబా—ఎంతకాలమునుండి యెఱుఁగుదువు ?

రంగి—చిన్నప్పటినుండి ఎఱుగుదును.

డంబా—ఎట్లెఱుఁగుదువు.

రంగి—అయ్యో ! బహ్కారివారమేకా.

డంబా—ఇతనిగుణ మెటువంటిది.

రంగి—వాఁడు మంచివాఁడే కాని చిన్నప్పటినుండియుఁ బోగరుమో తులును, పోకిరిసహవాసము కలవాఁడును.

డంబా—వారముదినముల క్రిందట నితఁడేమిచేసినాఁడో నీకు తెలుసునా

రంగి—మావణిక్పతి గారియింట్లో నగ లెత్తుకొని పోయినాడని అన్నారు. కాని నాకళ్ళతో నేనుచూడలేదు. పాపపుమాటలెక్కడ చెప్పుదును.

డంబా—ఎత్తుకొనిపోయిన దెవరనియన్నారు ?

రంగి—భుజంగరావనియే అన్నారు.

డంబా—(కూర్చుండును)

ఉత్త—(లేచి) భుజంగరావని యెవరన్నారు ?

రంగి—అందఱునన్నారు.

ఉ—అందఱనఁగా నెవరు ?

రంగి—వణిక్పతివారందఱు నన్నారు.

ఉ—వణిక్పతి యింటివిశేషములింకేమయినా నీకుఁ దెలుసునా ?

రంగి—అ. అ. అ. అబ్బె రామ రామ. మనవంటివారను కోఁదగనివి యెందుకులెండి పాపము పుణ్యము భగవంతుఁడికి తెలియవలెను.

రాజు—నవ్వకూడదు తెలిసిన నిజమంతయుఁ జెప్పుము. లేకున్న నిన్ను శిక్షించెదను.

రంగి—(భయముతో) చిత్తము. చిత్తము.

ఉ—తెలుసునా ? తెలియదా ?

రంగి—అంటారుకాని నాకు తెలియదు.

ఉ—ఏమనియంటారు ?

రంగి—ఆపిల్లకు వీడికి సంబంధమున్నదని.

ఉ—చాలునుఁ బొమ్ము. (కూర్చుండును)

డంబా—(లేచి) న్యాయాధిపా ! ఈదొంగతనము జరిగినసమయము నడురేయిజాము యున్నది. అట్టివనికి సాక్ష్యము విరివిగా దొరకు

టయనంభవము. మూడవసాక్షియగు రంగిసెట్టి చెప్పిన దానిని బట్టియు నేరస్థుని ముఖవైఖరినిబట్టియు నితఁడే దొంగతనము చేసియుండెననుట కెంతమాత్రమును సందేహము కనుపించదు. రక్షకభటులు వణిక్ప్రతియింటిలో భుజంగరావును బట్టుకొనినపుడు చౌర్యధన మతనియొద్దనే యున్నట్లు వారు తమ న్యాయస్థానమున కుంపించు కాగితమునుబట్టి స్పష్టముగా నమ్మదగియున్నది. ఇతఁడు మున్ననేకపర్యాయము లిట్టి వ్యాజ్యములలో న్యాయస్థానమున కెక్కి యున్నాఁడు. వీని దౌర్జన్యమునుబట్టి నిజముగా నెఱిగిన దానిని గూడ బలవంతకారణముచేత గొందఱుసాక్షులను మేము వదులుకొని యుంటిమి. ఋజువుకాకపోయినను న్యాయాధిపతుల స్వాభిప్రాయమునబట్టి న్యాయాధిపతులు నేరస్థులను శిక్షింపవచ్చునని శాస్త్ర మొప్పుచున్నది. వీని నిప్పుడు శిక్షింపక విడిచిన యెడల ననేకమంది జనులకుఁ గష్టములు సంభవించును. గావున జనసౌఖ్యార్థమై మర్యాదగుఁడగు వీనిని శిక్షింపవలయునని నేరాపాదకుఁడు తమయొక్క ఘనమును గూర్చి మిక్కిలి ప్రార్థించుచున్నాఁడు.

ఉత్త—(కే.౨) న్యాయాధిపా! ఇది కేవలము కల్పిత వ్యాజ్యమైయున్నది. మొదటిసాక్షియొక్క వాఙ్మూలమునుబట్టి యీవిషయమును దేవరవారు విస్పష్టముగాఁ దెలిసికొని యుందురు. రెండవసాక్షి చెప్పినప్రకారము నేరాపాదకుని కుటుంబములోని వారందరికిని నేరస్థునియందు విరోధమున్నట్లు తెల్లమయినది. ఆ విరోధకారణ మతఁడు సిగ్గుచే జెప్పకపోయినను మూడవసాక్షి వాఙ్మూలముయొక్క చివరభాగమునుబట్టి విశదమగుచున్నది. అట్టి విరోధముచేత నీవ్యాజ్యమును గల్పించి యుండవలయునే కాని యిది యథార్థముగా జరిగియుండలేదు. రక్షకభటులచేఁ బంపఁబడిన విచారణాంశములను నమ్మఁగూడదని తగు హేతువులనుబట్టి దొరతనమువారు శాసించి యున్నారు. ఈ నేరము జరుగుచుండఁగా స్వయముగ

జాడినట్లో సాక్షియుఁ జెప్పియుండలేదు. ఈనిష్ఫలమగు కల్లోలమునకు వణిక్పతియే కారకుఁడు. ఏమన-ఈతనువచ్చియున్న తనకొమార్తెకనుకూల దాంపత్యము సంభవింపక జేయుటయె. కాఁబట్టి న్యాయవిమర్శకులగు ప్రభువులు, నిర్దోషియగు భుజంగరావుపై వణిక్పతి విరోధ భావముతోఁ దెచ్చిన యీకల్పిత నేరమును దగ్గించి పరువునకు నష్టము గలుగ జేసినందునకు వణిక్పతిని శిక్షించి యతనివలన భుజంగరావునకుఁ గొంతధనము నిప్పించవలయునని తమయొక్క ఘనతనుగూర్చి మిక్కిలి ప్రార్థించుచున్నాను.

రాజు—భుజంగరావు! నీపయిన రాఁబడిన యీవ్యాజ్యమునకు నీవేమిసమాధానము జెప్పుకొనియెదవు?

భుజం—అయ్యా! యీచెప్పిన నేరమును నేనెన్నడును చేసి యుండలేదు నాకేమియును దెలియదు. ఇది కేవలము కల్పితము. కంతియుఁ గాసుకను నాపైఁ బన్నైవెచి రక్షకభటులను మంచిమాటఁ జేసికొని నన్నిట్లు వణిక్పతియు గౌరవము చేసినాడు. ఆసొత్తును వణిక్పతియే తీసుకొనినట్లు మొదటి సాక్ష్యమువలన రుజువు కాబడినది. నేను నిర్దోషిని. నన్ను రక్షింపవలయును. యింతకంటె నేను జెప్పుకొనునదేమియును లేదు.

రాజు—ఈవ్యాజ్యములోని సాక్షులవలన నేరమెంతమాత్రమును రుజువుచేయబడి యుండలేదు. మొదటిసాక్షి భర్తపేరు చెప్పుటలో జరిగిన పొరబాటునుబట్టియు, రెండవసాక్షి నేరస్థునియందు దమకుటుంబములోఁ నందరికిని నిష్కారణవైర మున్నదనుటను బట్టియు మూడవసాక్షి స్పష్టముగా నొప్పుకొనుటను బట్టియు వణిక్పతికుమార్తెకును భుజంగరావునకు సంబంధ మున్నదని స్పష్టముగా నమ్మదగియున్నది. ఆగుట్టును బయటఁ బెట్టుకొనినచో మర్యాదభంగమగుననియు తటస్థముగా నూరకొనుటకు మనసొప్పకయు

ఈనేరమును గల్పించినట్లు నాకుస్పష్టముగాకనఁబడుచున్నది. దొంగతనపునేరమందు భుజంగరావు నిర్దోషియని నమ్మితిమి. ఇకముందెన్నడును నిట్టికల్పిత నేరమును దేకుండుటకై వశిక్షతిని మందలించుచు వ్యాజ్యమును దగ్గించడమైనది.

(సభ్యులందఱు నిష్క్రమింతురు.)

—గద్య—

ఇది శ్రీమత్కాశీనాథుని వీరమల్లయారాధ్య
విరచిత సీతామనోహరనాట
కంబున చతుర్థాంకము.

శుభమస్తు.

అవిఘ్నమస్తు.

సీతామనోహరము

పంచమాంకము.

(వణిక్పతియు, గుమారుండును ప్రవేశించుచున్నారు.)

సోమ—జనకా! రక్షకభటులకు సగముద్రవ్యము నిచ్చియుంటిమి. వారిందున మనకేమి సాయమును సేయలేదు. కావునఁ దక్కినధన మియ్యకుము.

వణి—అదికూడ నామరుసటిదినముననే తీసికొనినారు.

సోమ—మనమనుకొన్న కార్యము ఫలించకపోఁగా నిష్కారణముభటులు డబ్బుకాఁజేసినారే! దీనివలన మనకవమానముతప్ప మఱేమియుఁ గలుగలేదు. మొదలకె యూరకొనిన చక్కఁగా నుండెడిది.

వణి—వారికిచ్చినది దండుగయే కాదు. ఏమన, వారికధికారమున్నంత వరకొక్కదినము కొట్టులో వేసినారుకదా? ఇఁక పరాభవమా? అపిన్యాయముగాఁ దెచ్చుకొనినదే. ఆచండాలపుముండ నెన్నఁడు సాక్ష్యమునకు దెచ్చితిమో నాడేయవమానము వచ్చినది. చీ! వాని మొగమును జూడరాదు. నేనింటికిరాను. ఎచ్చటికేఁబోయెదను.

(నడుచుచున్నాఁడు).

సోమ—(పట్టుకొని) ఎక్కడికేగెదరు. ఇంటికిరండు మాయమ్మగారితో జెప్పిపోవచ్చును. (అని లాగుకొనిపోవుదు). (నిష్క్రమింతురు)

(వణిక్పతిగృహము.)

(వణిక్పతియు, గమలాంబయు, గుమారుఁడును ప్రవేశించుచున్నారు.)

కమ—నాథా! కావలయునని తెచ్చుకొనిన దానికిప్పుడు విచారపడిన నేమిలాభము. భూలోకమునఁ బుట్టినతరువాత సహజముగాఁ గలు

గుణదండనము కష్టసుఖములు, ప్రతిష్ఠాప్రతిష్ఠలును మనుష్యజాతికిఁ గాకింకెవరికి సంభవించగలవు. శుద్ధమూర్ఖతను వహించి యాడపిల్లను న్యాయసభకు సాక్ష్యమునిమిత్తము మీరు కొని పోయియుంటిరి. అకృత్రిమనిర్భాగ్యురాలు. వ్యవహారములు తెలిసిన మగవారివలె నసత్యములుపనికి నిర్వహించుకొనఁగలదా? న్యాయాధిపతులను జూచినతోడనే దానికి యొడలు కంపమెత్తినదట. ఆభయోత్పాతముచేత నిజము వెలుపలఁ బెట్టినది. మీరావిషయమున కభియోగపడి కుమారిక బుద్ధిపూర్వకముగా మీకెగ్గు గావించినదని తలంచి "యింటనుండి లేచిపొమ్మన" ననుట మంచిది కాదు. ఎచ్చటికిఁ బోయెదరు? ఊరకుండుడు.

వని—ఎచ్చటికిఁ బోయెదనా? పెద్దయేటిలోనికి. చెప్పెదను వినుము.

సీ॥ కాశికాపురిఁ జేరి గంగానదీస్నాన
మును జేసి విశ్వేశ్వరుని భజించి
రామేశ్వరముఁబోయి రామసేతుస్నాన
మును జేసి రామలింగని భజించి
శ్రీపర్వతమునకుఁ జేరి పాతాళగం
గనుమున్గి మల్లికార్జును భజించి
వరకాళహస్తి సువర్ణముఖిమున్గి
కాళహస్తీశునిఁ గని భజించి

తే॥ గీ॥ ఎచ్చటేనియు వసియింతు నేమిఫలము
తరువువిడనాడినట్టి యీ బ్రతుకువలన
నిహము లేకున్న స్వర్గలోకైక సుఖము
గలుగుఁగావునఁ బోనిమ్ము కాంతనన్ను॥

కమ—సర్వమెఱిఁగినయట్టి మీకు మేము చెప్పెడిపాటివారము కాక పోయినను నామనవినిఁగూడ నిందుకంత యాలకింపుడు. సంసారభారకర్తలగు మీరే యట్లు తలంచినచో మీతోడిదియే లోకమనియొందుకొనవలసిన నేనుమాత్ర మిచ్చట నేలయుండవలయును.

నేను వచ్చెదను. నన్నుఁగూడఁ గొనిపొండు. మీ కొమరులీ సం
సారభారమును వహింతురు.

సోమ—ముక్కుపచ్చలారని కుఱ్ఱపిశాచముపైనఁ గోపము వహించి యిట్టి యనార్యకార్యమును సేయఁదలంచుట మీ కుచితముగాదు. ఆడుపిల్ల యసూరనిన మనకుఁ జయమును కాదు. ఇతరులెంత కఠినమున కొన్నను తల్లిదండ్రులుమాత్రము గుటుకున దిగమ్రింగి తనపుత్రికామణినిఁ గడుపులోఁ బెట్టుకొనవలయును. లోకమున కెల్లమూర్ఖుఁడయిన స్వకుక్షి భరాయణుఁడు దక్క తక్కొరులు మీవలె నిట్లుసేయరు.

ఉ॥ అల్లునిమీఁదఁ గోపమున నంగలుసాచుచు నచ్చటచ్చటన్
జెల్లని కోపతాపమున సిగ్గునుబోవిడి లేనిపోని వా
కల్లలు బల్కుమూర్ఖువలెఁగాక మనంబున శాంతిఁగాంచి మీ
పిల్లనుగద్దింపోనవిడి ప్రేమను జూపుట యుక్తమాఁ జుఁడీ॥

ఒకవేళ లోపమేయున్నచో

తే॥ గీ॥ కుఱ్ఱదానినిఁ బిలిపించి కోపగించి
బుద్ధిసెప్పకమీరిట్లు పోదుమంచు
వెడలనేటికి నేఁబోయి పిలిచితెత్తు
దక్షసైనము కోమిరిపై దయవహించి॥

వణి—(తనలో) "కడుపుజిచుకొనినఁ గాళ్ళపయిఁ బడు" నన్నట్లు నా కడుపునఁ బుట్టిన పిల్లను రట్టుబెట్టుట నాకు నిజముగనే ధర్మము కాదు. కావునఁ బిలిపించి మదలించెదను గాక. (ప్రకాశముగా)

తే॥ గీ॥ కులపుమర్యాదనుం జెడఁ గొట్టినట్టి
మూర్ఖురాలినిఁ గొనిరమ్ము పొమ్మితగుచి
వాట్లఁ బెట్టెద నిఁకబుద్ధి వచ్చునేమొ
యిదియువినకున్న నిలువెడలెదను నేను॥

సోమ—చిత్తము. అటులనే సేతును. (నిష్క్రమించుచున్నాఁడు.)

కమ—(భర్తతో) మీరనినట్లు దానియందు లోపమున్న మాటవా

స్తవమే యనుకొనఁడు దానిని బయల్పఱచిన గోపము మనకుఁగా దా? పిల్లదానిని భయపెట్టక నెమ్మదిగా మందలింపుఁడు.

వణి—పిచ్చిదానా! నాకుమాత్రము మనస్సులో లేదనుకొంటివా యే మే? నెమ్మదిగానే మందలింతునులెమ్ము. ఊరక కళ్ళుఁబళ్ళు బెదరింతునే కాని తిట్టుదుననుకొంటివా కొట్టుదుననుకొంటివా ?

సీతా—(ప్రవేశించి) తండ్రీ నమస్కారము. నాకేమి సెలవు ?

వణి—(తనలో) కొంచెము కోపభావమును సూపవలయును. (ప్రకాశముగా.)

ఉ॥ ఓసియభాగ్యరాల! చలమూనికులంబునఁ జేటుఁ దెచ్చితే
దోసఁపుఁగృత్యముఁ జలిపి దుందుడుకింతయొనర్చితౌర, ము
న్నీసనులాడుతప్పు నొకపీసమునీదగు తప్పితంబునున్
జేసి యిటుల్ పరాభవము సేగిలభించెఁగ తంబి కేటికిన్॥

తే॥ గీ॥ ఇంక నేనియుఁదగురీతి నింటికడను
మంచివర్తనమునఁ జరియించితేని
మేలుకాక యథాస్థితి మెలఁగితేని
నిన్ను వెడలింతు నెందేని నేనుఁబోదు॥

సీతా—మీరంతగాఁ గినియుటకే నొనరించిన యకృత్యమేమియును లేదు. నేనింటనుండుటయే కష్టముగాఁదోఁచినచో నెచటికేనిఁబోయి వీలయినబ్రతికెదను. లేనిచో మడిసెదను. ఇంతభారము వహింపనేటికి ?

వణి—పరువుగలయింటఁబుట్టి వ్యభిచరించుట సుకృతమా? న్యాయసభయందు దండ్రినిఁబరాభవించుట యుచితమా? రెంటిలో నేది నీకుచితమని తోఁచినది.

సీతా—పతితోఁగలియుట వ్యభిచారమునుగాదు. నిజమును బల్కుట నిన్ను బరాభవించుటయును గాదు.

వణి—అగ్నిసాక్షిగ వివాహముఁజేసికొన్న భర్తయుండఁగా నెవ్వఁడో త్రాష్టుడు నీకుభర్తయగునా? ఆహా! ఎంతయవివేకముగానున్నది.

సీతా—అవును ఇందు విపరీతమేమున్నది. మనస్సాక్షిగ నేను వరించిన పురుషుఁడు నాకు భర్త యగును గాని నాకిష్టము లేనిదే దారము గట్టిన మఱియొకండెట్లు కాఁగలఁడు.

వణి—అయిన నీ వేమనియెదవు.

సీతా—ఇందేమియు దోసము లేదనియెదను.

వణి—ప్రప్రథమస్వీకృతుండగా మఱియొకని గూడుట తప్పేల కాదు

సీతా—చెప్పెదను వినుము.

సీ॥ తొల్త విఘ్నేశు చేదోయి జిక్కిన లచ్చి
వైకుంఠ వాసుఁ జేబట్టెనెట్లు
అజపోతమును బెండ్లియైనగాంధారియా
ధృతరాష్ట్రుపాణి గ్రహించెనెట్లు
అర్కప్రసాద బు నందినయాకుంతి
పాండురాజును గూడి బరగెనెట్లు
మొదట స్వయంవరంబునఁ బార్థునకుఁ దక్కి
ద్రౌపది యేవురిఁ దగిలెనెట్లు

తే॥ గీ॥ వారలందరునం బతివ్రతలటంచు
మూఁడులోకంబులను గీర్తిఁ బొంద లేదె
తెలిసి తెలియని యూహాబుఁ బలికుటంచు
బలుకఁ జెల్లునె నీయట్టివారలకట॥

చ॥ పడఁతికి మానసంబెవరి పైఁ బ్రసరించునొ తొల్త నట్టి యా
తఁడు ధవుఁడౌనుగాక తలిదండ్రుల ప్రేరణచేతఁ గన్యకున్
మెడకొక త్రాడు గట్టి బలిమిన్ గులకాంతయటన్నఁ జెల్లునే
కడ గుదనంబు గాక నయవేదులకీగతి బుద్ధిపుట్టునే॥

తే॥ గీ॥ నేవరించు నల భుజంగరావు నాకు
భర్త యగుఁగాక యాదే బెభర్త కాఁడు
హితమ యేని యున్నంచు డింట లేవ
యేఁ బోయెద నింకెట కేఁ యేన॥ (నిష్క్ర)

వణి—(తనలో) చాలు నిఁకఁబుద్ధి వచ్చినది. నాకుమాత్రమే కాక లోకములోని తల్లిదండ్రులందఱికిని మంచినడత నేర్పినది. ఉదాహరణపూర్వకముగా జెప్పుచున్నప్పు డెవ్వరు కాదనఁగలరు. ఇంతకు నీయాకువాండ్రకు విద్యాబలము హెచ్చినకొలఁదిని నిట్టి మందమతులు పుట్టుచున్నవి. (భార్యతోఁ బ్రకాశముగా)

చ॥ తెలివియొకింత లేక సుదతీమణి కిష్టములేని వానిఁ బెం
డిలి యొనరించినందుకుఁ గడిందివిచారము సంభవించె నిం
దులకింక లేనిపోనిపని తోయజనేత్రి! కుటుంబభారముం
దొలఁగి వనాంతరంబున ననూన తపంబొనరించుటొప్పగున్॥

కమ—అవును. మనకీ సంసారసంబంధము విడచుటయే యుచిత మని నాకును దోఁచెని.

చ॥ వనమున కేగ నేల యొకపంచను గూర్చుని రామ రామ యం
చనుకొని కాలమున్ గడపి యాకసిగండుల చేఁబిరాఁదుగాఁ
దనువుల దాటవేసి సుఖదంబగు నిర్జరలోక సౌఖ్యముల్
గనుటుచితంబు, నాథ! నను గాదన కిష్ట మొసంగఁ గాఁదగున్॥

వణి—అటులనే కానిమ్ము.

మత్తకోకిల॥ భూతలంబునఁ దల్లిదండ్రులు పుత్రికాహితుఁడౌ వరున్
జేతనావిధిఁ గూర్చుటొప్పను శ్రేయముల్ గనుబుద్ధితో
సీతలోదరి యట్టులేరును నెప్పడున్ గనకుండఁగన్
జాతకంబిను గాతమీశుఁడు సత్కృపాహితవృత్తితోన్॥

(అందఱు నిష్క్రమింతురు.)

—గద్య—

ఇది శ్రీమత్కాశినాథుని వీరమల్లయారాధ్య
విరచిత సీతామనోహరప్రహస
నంబునఁ బంచమాంకము.

సంపూర్ణము.